సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
మంగళవారం 26 డిసెంబర్ 2023 : పేజీలు 11

# క్రిస్మస్ పార్థనల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి

## - కుటుంబ సభ్యులతో ప్రత్యేక ప్రార్థనలు





**పులివెందుల మేజర్ న్యూస్:**మూడు రోజుల పర్యటనలో భాగంగా చివరి రోజు సోమవారం ఉదయం సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలు ముగించుకుని ఉదయం 11.15 గంటలకు బాకరాపురం హెలిప్యాడ్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంతకుముందు చర్చి నుండి రోడ్డు మార్గాన బయలుదేరిన ఆయన పట్టణంలోని గాయత్రీ కాలనీలో ఇటీవలే కుమారుని వివాహం చేసిన వైఎస్ఆర్సిపి నాయకుడు నల్లచెరువుపల్లి రవి ఇంటికి వెళ్లి నూతన దంపతులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీర్వదించడం జరిగింది అనంతరంఉ.11:07 గంటలకు అక్కడి నుంచి బయలుదేరిన ముఖ్యమంత్రి 11: 15 గంటలకు భాకరాపురం హెలిప్యాడ్ వద్దకు చేరుకుని.. అక్కడ స్థానిక నాయకులతో మాట్లాడి, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వాటిలో భాగంగ భాకరపురం హెలిప్యాడ్ నుండి మధ్యాహ్నం 12: 19 గంటలకు హెలికాప్టర్ లో బయలు దేరి.. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ దస్తగిరి నివాసంలో ఆయన కొడుకు, ఇద్దరు కూతుళ్ళ వివాహ వేడుకలలో పాల్గొనేందుకు మైదుకూరుకు

మిగతా 2లో

# సొమ్ముకొడిది-సోకోకడిది..సిఎం జగన్ వైఖరి

## - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:**సొమ్ముకొడిది-సోకోకడిది అన్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఖరిని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. పులివెందుల నియోజకవర్గం అభివృద్ధిలో సింహాభాగం కాంగ్రెస్ పాలనలో జరిగిందన్నారు. జెఎన్టీయూ, ట్రిపుల్ ఐటీ, అంతర్జాతీయ పశుపరిశోధన కేంద్రం, శిల్పారామం, భూగర్భడ్రైనేజీ, రింగ్ రోడ్డు, కడప-పులివెందుల నాలుగు వరుసల రోడ్డు, ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్డు, పైడిపాళెం రిజర్వాయర్, లింగాల కెనాల్, గండికోట-సిబిఆర్ ఎత్తిపోతల ఇలాంటివి కాంగ్రెస్ పాలనలో జరిగాయన్నారు. వీటిని సిఎం జగన్ తన ఖాతాలో వేసుకోవడం శోచనీయమన్నారు. ప్రస్తుత పాలనలో పులివెందుల ప్రజలకు రక్షణ కరువైందని, మాజీమంత్రి వైఎస్ వివేకా హత్య జరిగి నాలుగున్నరేళ్లు పూర్తైనప్పటికీ కేసులో ఎలాంటి పురోగతి లేదన్నారు. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణ రక్షణ లేదని, వివేకా కూతురు సునిత ఎస్పీకి లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మద్యం, జూదం, బెట్టింగ్ లు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, అసాంఘిక శక్తుల అడ్డాగా మారిందని తులసిరెడ్డి అన్నారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ కాంగ్రెస్ పాలనలో కళకళలాడేదని, వైకాపా పాలనలో వెలవెల పోతుందన్నారు. అలాగే ప్రధానమైన వేంపల్లె-రాయచోటి రోడ్డు ప్రయాణికులకు భూలోకంలో యమలోకం చూపిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిని తన ఖాతాలో వేసుకోవద్దని సిఎం జగన్ కు తులసిరెడ్డి సూచించారు.



# యథేచ్ఛగా ఇసుక అక్రమరవాణా

## -పట్టించుకోని రెవెన్యూ సంబంధించిన అధికారులు

## -ఇక దేవుడే దిక్కు అని అనుకుంటున్న పరిసర ప్రాంత ప్రజలు

**కాశి నాయన మేజర్ న్యూస్:** కాశి నాయన మండలం నరసాపురం సాగిలేరు దగ్గర విచ్చలవిడిగా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నప్పటికీపట్టించుకోని అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం ఉన్నారో విషయాన్ని అడిగి తెలుసుకుందామన్న ఫోన్ చేసిన ప్రయోజనం లేకుండా పోయింది దాసీదాగా ప్రవహించవలసిన టువంటి నీరు పెద్దపెద్ద గుంతలు తీయడం వల్ల దాహాన్ని తీర్చుకోవడం కోసం బర్రెలు మేకలు గోర్లు ఒంటివి అకాలంగా చనిపోతున్నాయని లబోదిబోమం టున్నారు అదేవిధంగా కలసపాడు మండలంలోని సింగరాయ పల్లె దగ్గర మరియు రామాపురం పాత రామాపురం సత్రంగల సగిలేరులో ఇసుక అక్రమ రవాణా అక్రమార్కులకు ప్రధాన ఆదాయ వనరుగా మారింది. అదేవిధంగా కలసపాడు మండలం లోని సింగరాయపల్లె బంగ్లా దగ్గర సగిలేరులో, నుండి దాదాపు 50 టిప్పులు పైగా ట్రాక్టర్లతో ఎటువంటి అనుమతులు లేకుండానే ఇసుక తరలి పోతోంది సంబంధిత అధికారులు అక్రమ రవాణాను 'మామూలు'గా వదిలేస్తుండ డంతో అక్రమార్కులు లక్షలు వేనకేసుకుంటున్నారు. అదేవిధంగా సాయంత్రం 6 నుంచి తెల్లవారు జామున ఆరు వరకు తరలిస్తుండటం విశేషం. ప్రతి ట్రాక్టర్ నుంచి అక్ర మవసులు చేస్తున్నది ఒకఎత్తయితే ఎవరూ పట్టుకోకుండా ఉదయం రాత్రి అని సంబంధం లేకుండా ఇష్టారాజ్యంగా రవాణా చేస్తూ నిబంధనను ఉల్లంఘిస్తూ " ఉద్యోగుల సెలవుదినాలు, అర్ధరాత్రి వేకువజామున ఎక్కువగా సగిలేరు నుండీ కలసపాడు మండలంలోని గ్రామాలకు ఇసుక తరలిస్తున్నారు. పోలీసులు రెవెన్యూ అధికారులు అడపా దడపా తనిఖీలుచేస్తే ఏలాంటి రసీదులు లేకపోవడంతో జరిమా నాలు విధించి వదిలేస్తున్నారు ఇసుక అక్రమంగా తరలిపోతున్న పట్టించు కునే నాధుడే కరువయ్యారని మండలలోని గ్రామాల ప్రజలు వాపోతున్నారు రాజకీయఒత్తిడో లేక ముడుపుల మాయనో తెలియదు కానీ అటువైపు చూసే నాధుడే కరువయ్యారు. అదేవిధంగా ఓక్కో ట్రాక్టర్కు ఐదు వందల రూపాయలు చొప్పు న సంబంధిత అధికారులు తీసుకుంటున్నట్టు ఆరోపణలు పెద్ద ఎత్తున విన బడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటే తప్ప ఈ అక్రమ ఇసుక రవాణా ఆగదని సగిలేరు గుంతలు ఎక్కువ ఉండడం వలన రైతులకు బర్రెలు మేకలు కాసేవారికి సగిలేరులో ఎక్కడ గుంతలు ఉన్నాయా వారికే అర్థం కాకుండా ప్రమాద అంచులో పడుతున్నారు సంబంధించిన అధికారులు ఇసుక రావణ చేస్తున్న వారిపై కఠినమైన చర్య తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

## ముఖ్యమంత్రిని ప్రజాకోర్టులో దోషిగా నిలబెడతాం

వివరాలు 7లో





వివరాలు 3లో

## ధ్వంసం అవుతున్న శేషారెడ్డి పల్లె రోడ్డు

## తంబళ్ళపల్లెలో టిడిపి జెండా ఎగరవేస్తాం...

వివరాలు 8లో



# రాహుల్ ప్రధాని కావాలని ప్రత్యేక పూజలు

### -అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు తిరుపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు తిరుపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన ఆదివారం కదిరి పట్టణంలోని ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామికి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రత్యతి పార్టీలకు గట్టి పోటీ ఇచ్చామన్నారు. ఆయా రాష్ట్రాల్లో నైతిక విజయం సాధించామన్నారు. రానున్న ఎన్నికల్లో దేశమంతటా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని తదనంతరం రాహుల్ ప్రధాని అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు పంపిణీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న

**పీలేరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని పాఠశాలల విద్యార్థులకు కోట్ల విలువ చేసే ల్యాప్ ట్యాప్ పంపిణీ చేసి ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులకు ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని పీలేరు మండలం వైస్ ఎంపీపీ ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ ఎన్ వి చలపతి శుక్రవారం తెలిపారు. ఈ ల్యాప్ ట్యాప్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తూ ఉందని బైజూస్ పాఠాలు విద్యార్థులకు విద్యాపరంగా పోటీ ప్రపంచంలో బైజుస్ అనేది దోహదపడుతుందని ఆయన తెలిపారు. కుటుంబాలలో ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి విద్యా దీవెన అమ్మబడి వసతి దీవెన ద్వారా ఫీజు రియంబర్స్మెంట్ నాడు నేడు కింద నూతన భవన నిర్మాణాలు చేపట్టి అమలు చేస్తున్నారని సామాజిక స్వేచ్ఛ కల్పించడానికి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావలసిన ఆర్థిక సహాయం సచివాలయాల ఏర్పాటు వాలంటీర్ల వ్యవస్థ ఇంటి వద్ద పెన్షన్, బియ్యం పంపిణీ, జగనన్న భూ హక్కు చట్టం వైయస్సార్ చేయూత వంటి విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని ఎన్ వి చలపతి తెలిపారు.

# ఆర్మీ ఉద్యోగికి స్ఫూర్తి పురస్కారం.....




**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి శిరిగిరి శివకు స్ఫూర్తి పురస్కారంను వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వృత్తిరీత్యా సైన్యంలో ఉద్యోగం చేస్తున్న సెలవుల్లో ఇంటికి వచ్చినప్పుడు వివేకానంద ఫౌండేషన్ సంస్థ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న శివ అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. అనాథలకు అంత్యక్రియలు చేయడంలో శివ పాల్గొన్నటం వల్ల ఈ పురస్కారంతో సత్కరించినట్లు తెలిపారు. సంస్థ స్థాపించినప్పటి శివ ఫౌండేషన్ లో కీలకంగా సేవలు అందిస్తున్నాడని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వివేకానంద సేవాశ్రమం నిర్వాహకురాలు రామతులసి పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె,

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల అంబేద్కర్ భవనం ఎదురుగా ఉన్న ఆర్సిఎం చర్చి యందు సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ అంగన్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ మినీ అంగన్వాడీలు గత 14 రోజులుగా సమ్మె చేస్తున్నను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మనసు కరగలేదని క్రిస్మస్ సందర్భంగా ఏసుప్రభు, మరియమ్మతల్లి సన్నిధానంలో పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి సీఎం జగన్మోహన్ రెడ్డి మనసు మార్చి మాకు జీతాలు పెంచాలంటూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాదు, శ్రీనువాసులు మాట్లాడుతూ..14 రోజులుగా అంగన్వాడీ వర్కర్స్ తమ సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన రేట్లను బట్టి తమకు కనీస వేతన కల్పించాలని తమ గోడును విన్నవించుకుంటూ ఉంటే ఇంతవరకు దాని ఊసే లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పులివెందులలో ఏసుప్రభు, మరియమ్మతల్లీ సన్నిధానంలోరాష్ట్ర ముఖ్యమంత్రి పూజలు చేయడం.. అంగన్వాడీలకు నరిరోడ్డు మీద ఆకలి కేకలు పెట్టించడం ఎంతవరకు సమంజసం అని ఆయన విచారణ వ్యక్తం చేశారు. రాయలసీమ ముద్దుబిడ్డ గా పిలిచే జగనన్న రాయలసీమ అంగన్వాడీలు మొర ఆలకించు అన్నా అని ఆవేదన వ్యక్తం చేసినారు. జగన్మోహన్ రెడ్డి ప్రయాణానికి చేసిన ఖర్చులు కోట్ల రూపాయలు అవుతాఉన్నాయినీ, రాష్ట్రంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ మినీ అంగన్వాడి టీచర్లు తమ న్యాయమైనటువంటి కోరికలైన కనీస వేతనం 26,000 కల్పించాలని, రిటైర్ అయితే బెనిఫిట్ రూపంగా 10 లక్షల కల్పించాలని, పాత బకాయిలు కల్పించాలని నెల నెల తప్పనిసరిగా జీతాలు ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలు కల్పించాలని, అంగన్వాడీ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సమస్యలను అన్నింటిని వెంటనే కల్పించాలని వారు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం విజయమ్మ పోరుమామిళ్ల సిఐటియు మండలనాయకులు బోజ్జాచిన్నయ్య , ప్రాజెక్టు అధ్యక్షురాలు వినోద దేవి అంగన్వాడి మండల అధ్యక్షులు కార్యదర్శులు దస్తగిరిమ్మ రేణుకాదేవి ,జ్యోతి,సుధా,వాణీ లీలావతి నారాయణమ్మ స్వాతి రమాదేవి సిఐటియు మండల నాయకులు అంగన్వాడి టీచర్లు వర్కర్లు మినీ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



# అదో చేస్తాం ఏదో చేస్తామని సామాన్యులకుచుక్కలు చూపిస్తున్నటువంటి కాశినాయన మండలం విద్యుత్ అధికారులు



**కాశినాయన, మేజర్ న్యూస్ :** కాశినాయన మండలం గంగనపల్లి గ్రామంలో నివసిస్తున్నటువంటి ప్రజలు తీవ్ర భయాందోళనతో ప్రజలు విలవిలలాడిపోతున్నారు నరసాపురం విద్యుత్ సబ్స్టేషన్ లో రమేష్ బాబురావు మరియు సిబ్బంది కి అయ్యా మా ఇంటి వద్ద ఉన్నటువంటి విద్యుత్ స్తంభం కింద పడిపోయే స్థితిలో ఉందని ప్రజలు తీవ్రంగా ఆందోళన చెందుతూ ఎన్ని సార్లు చెప్పినప్పటికీ వారికి కనీసం చీమకుట్టినట్టుగా లేదని సంభం విరిగి చుట్టుపక్కల ఉన్నటువంటి వారి ఇంటి మీద పడిపోయే విధంగా ఉందని అలా జరిగినప్పుడు కచ్చితంగా ప్రాణనష్టం జరుగుతుందని ఒకవేళ అలాంటి దురదృష్టకర మైనటువంటి సంఘటన జరిగినప్పుడు వారు తప్పక బాధ్యత వహించవలసిందేనని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ అధికారులు మాత్రం ఇదో చేస్తాము అదో చేస్తామని సాకులు చెబుతున్నడంతో ప్రజలు విసికెత్తిపోతున్నారు ఎందుకింత నిర్లక్ష్యం అని వారి యొక్క విద్యుత్ ధర్మాన్ని వారు సమర్థవంతంగా ఎందుకు నిర్వర్తించలేదని అందుకు గల కారణాలు ఏమిటి అని ఒకవేళ కిందిస్థాయిలో న్యాయం జరగకపోతే పై స్థాయిలో ఉన్నటువంటి విద్యుత్ అధికారులను కచ్చితంగా కలుసుకొని ఈ సమస్య పరిష్కరించే వరకు విశ్రాంతి తీసుకోమని ఇప్పటికైనా విద్యుత్ అధికారులు సమస్యలను గుర్తించి సమస్యలను పరిష్కరించవలసిందిగా పారిసరాల ప్రాంత ప్రజలు తెలియజేయడం జరిగింది

# ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలం లో క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు ఆదివారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. వివిధ గ్రామాలలో చర్చిలయందు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంఘ పెద్దలు మాట్లాడుతూ ఏసు క్రీస్తు లోక రక్షకుడని, ఆయన చూపిన మార్గంలో మనమందరం నడవాలని సూచించారు. చెడు వ్యసనాలకు లోనుకాకుండా, ప్రేమ, దయ, క్షమ గుణాలను అలవర్చుకోవాలని తెలిపారు. భక్తిగీతాలను ఆలపించారు. దేవుని వాక్యం వినిపించి ఆశీర్వచనాలు అందించారు. మండల కేంద్రమైన దువ్వూరు తో పాటు గుడిపాడు,కానగూడూరు, ఎంకుపల్లె, జిల్లెళ్ల,పెద్దజొన్నవరం ,చింతకుంట, మాచనపల్లె,నెలటూరు, చిన్నసింగనపల్లె, చల్లభాసాయపల్లె, మదిరేపల్లె, నీలాపురం, నారాయణపల్లె,తదితర గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. చర్చిలలో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# నేడు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల అభివృద్ధి కార్యాలయంలో నేడు 26 డిసెంబర్ 2023వ తేదీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల ఎంపీపీ , జడ్పిటిసి , వైస్ ఎంపిపి , మార్కెట్ యార్డ్ చైర్మన్ , ప్రత్యేక అహ్వానితులు -కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్ సంఘం అధ్యక్షులు , సింగిల్ విండో చైర్మన్ , మాజీ సింగిల్ విండో చైర్మన్ , మండల వైసీపీ కన్వీనర్ , జెసిఎస్ కన్వీనర్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి , వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు మరియు కోకన్వీనర్లు,సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, స్కూల్ కమిటీ చైర్మన్ లు,వాలంటీర్లు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీడీవో పోలప్ప విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజల ఆదరణతో అధికారంలోకి టిడిపి

### -చంద్రబాబుతోనే సుపరిపాలన పుత్త

### -పుత్తకు పెద్ద లేబాకలో ఘన స్వాగతం..

**వల్లూరు మేజర్ న్యూస్:**ఇప్పుడున్న ప్రజల ఆదర అభిమానాలు చూస్తుంటే తప్పకుండా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పుత్తా నరసింహారెడ్డి అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం పుత్తాకు వల్లూరు మండల పరిధిలోని పెద్ద లేబాక గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆ గ్రామ టిడిపి నాయకుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో డప్పులు బాణాసంచా పేలుస్తూ పూలమాలలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి ఇంటింటికి వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే ప్రజలకు వచ్చే సూపర్ సిక్స్ పథకాలు అందుతాయిని వివరించారు, అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెటాలన్నారు. ఆయన పాలనలోనే ప్రజలకు ఎనలేని మేలు జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి, మండల టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి రామచంద్రారెడ్డి, ప్రతాప్ రెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, ఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి టిడిపి నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.





# క్రిస్మస్ పార్థనల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి

**(మొదటి పేజీ తరువాయి)**ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాడా ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి, ఎస్పీ సిద్ధార్థ కౌశల్, ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి, మునిసిపల్ మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి వార్డ్ కౌన్సిలర్ కిషోర్స్థానిక ప్రజా ప్రతినిధులు హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికారు.



# చర్చి నిర్మాణానికి భూమి పూజ

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని చెన్నంరాజు పల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులకు వారి ప్రార్థనలు చేసుకోవడానికి చర్చి లేదని వారికి నూతన చర్చి నిర్మించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నూతన చర్చి కొరకు దాదాపు 20 లక్షల రూపాయలు తన సొంత ఖర్చుతో నిర్మించడం కోసము సోమవారం క్రిస్మస్ పండగ పర్వదినం సందర్భంగా భూమి పూజ నిర్వహించారు. ఈ విషయంలో ఎస్సీ కాలనీవాసులు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైయస్ఆర్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, చెన్నంరాజు పల్లె వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నష్యం శ్రీనివాసులు, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, చర్చి సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## హక్కులు సాధించుకునే వరకు సమ్మె ఆపే ప్రసక్తే లేదు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు లో ఐసీడీఎస్ కార్యాలయం నందు వినూత్న రీతిలో క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి భాగ్యలక్ష్మి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత 14 రోజులుగా తమకు కనీస వేతనాలు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలన్నారు. ఏరు దాటకముందు ఓరి మల్లన్న ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మండిపడ్డారు నాడు ప్రతిపక్ష నేతగా అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెయ్యి రూపాయలు పెంచి మీకు జీతాలు ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల ఏడు నెలలు పూర్తయిన కనీసం అంగన్వాడీలతో చర్చలు జరిపిన దాఖలు లేవన్నారు. అంగన్వాడీలు ప్రభుత్వం పరిష్కరించలేని కోరికలు ఏవి కోరలేదని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నామని అన్నారు.సీఎం కడప జిల్లా మూడు రోజుల పర్యటనలో కనీసం అంగన్వాడిలు చేస్తున్న సమ్మె పై కనీసం స్పందించకపోవడం బాధ్యతారాహిత్యం అని అన్నారు.ప్రభుత్వ గనక స్పందించకపోతే జగన్మోహన్ రెడ్డి నీ ఇంటికి పంపియడం ఖాయమని హెచ్చరించారు.కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు నరసమ్మ,శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసం అవుతున్న శేషారెడ్డి పల్లె రోడ్డు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**జమ్మలమడుగు పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న శేషారెడ్డి పల్లెకు వెళ్లే రోడ్డు రోజురోజుకు ధ్వంసం అవుతున్నది, రోడ్డు మొత్తం కంకర తేలి గుంతలుగా ఏర్పడడంతో ఆ రోడ్డున పట్టణానికి చేరుకోవాలంటే ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుపుతున్నారు. నిత్యం ప్రజలు సమీప పట్టణమైన జమ్మలమడుగు వస్తూ ఉంటారు. అలాగే బైపాస్ కూడలి నుండి మున్సిపల్ ఆఫీస్ ప్రొద్దుటూరు రోడ్డు వరకు రోడ్డు మొత్తం భయానకంగా మారింది నెర్రెలు చీలి మోటార్ సైకిల్ లో వెళ్లాలంటే అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రోడ్డు బాగు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కువైట్‌లో మృతిచెందిన మృతదేహం ఇండియా కు పంపిన తెలుగువారి ముద్దుబిడ్డ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** కువైట్ లో జీవనోపాధి కొరకు వెళ్లిన అన్నమయ్య జిల్లా రాజంపేట యర్ర బల్లె వాసి అయినా క్కోత లింగమయ్య (48) లిగల్ఫ్ దేశమైన కువైట్ లోని ఖైతాను ప్రాంతంలోఒక సేటు వద్దా డ్రైవర్ గా పని చేస్తూ ఉండే వాడు సాయంత్రం తన కువైటి తో కలసి కారు లో వెళ్ళుతు ఉండగా రోడ్డు నెంబర్ 5లో ఒక వాహనం డీకొన్ని క్కోత లింగమయ్య (48) పర్వానియా హాస్పిటల్ లో నెల రోజులు గా చావు బ్రతుకు లు మధ్య ఉండి ఈ నెల 22వ తేదీన చనిపోయారుఈ విషయం తెలిసిన మృతుని కుటుంబికులు కనీసం ఆఖరి చూపు చూడాలని విల విల లాది పోయారు ఈ విషయాన్ని జిలకర మురళి రాయల్ దృష్టికి తీసుకు రావడంతో వెంటనే స్వందించి అయన అటు కువైట్ పోలీసులు మరియు ఇటు మన ఇండియన్ ఎంబసి అధికారులుతో మాట్లాడి జరగవలసిన పేపర్ పనులన్నీ పూర్తి చేసి మృతుని కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో వెంటనే ఎంబసి అధికారులుతో మాట్లాడి మృతదేహానికి అయ్యే ఉచ్చిత విమాన టికెట్ మరియు మృతదేహానికి సంబంధించిన బాక్స్ ఆయె ఖర్చును మన ఎంబసి ద్వారా ఏర్పాటు చేపించి నేడు మృతదేహాన్ని ఇండియాకు పంపించి మానవత్వాన్ని చాట్టుకొన్నాడు మన అందరి వారు జిలకర మురళి రాయల్ లిఅంతేకాకుండా



మద్రాస్ ఎయిర్ పోర్ట్ నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ పి యన్ ఆర్ టి ద్వారా ఉచ్చిత అంబులెన్సు ను ఏర్పాటు చేపించి మృతదేహన్ని మంగళవారం ఇండియాకు రప్పించి మృతుని కుటుంబ సభ్యులకు చివరి చూపు చూపిస్తూ వారి కుటుంబ సభ్యులు గుండెల్లో తనదైన స్థానాన్ని సంపాదించుకోన్న నాయకుడుగా మిగిలాడు జిలకర మురళి రాయల్ ఇ లాం టి వారు మన అన్నమయ్య జిల్లా వ్యక్తి కావడం మన జిల్లా కె గర్వకారణం అన్ని ప్రజలు అంటున్నారు.

## వృద్ధాప్య, వికలాంగ, ఒంటరి మహిళల, కళాకారులకు 6000 పింఛన్ ఇవ్వాలి



**కలసపాడు మేజర్ న్యూస్** :బద్వేల్ లో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పడిగ వెంకటరమణ మాట్లాడుతూ వయోవృద్ధులు తమ యావత్తు జీవిత కాలాన్ని కుటుంబం కోసం సంపద కోసం దేశం కోసం కష్టపడి అవస్థాన కాలంలో ఉన్న వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు కళాకారులకు 6000 పింఛన్ ఇవ్వాలని సామాజిక పెన్షన్ ధరల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పడిగ వెంకటరమణ ప్రభుత్వానికి డిమాండ్ చేశాడు. సోమవారం నాడు బద్వేల్ పట్టణం మార్తాం నగర్ లో వికలాంగులు వృద్ధులు ఒంటరి మహిళలు కళాకారులతోకరపత్రాలను రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పడిగ వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షలకు పైగా సామాజిక పింఛన్దారులు ఉన్నారని, ఇప్పుడు ఇస్తున్న పింఛన్ వారి పోషణకు సరిపోవడంలేదని, చివరి రోజులలోవాళ్లు సంతోషంగా జీవించాల ంటే 3000 నుండి 6000 పింఛను ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నాడు. అదేవిధంగా ప్రతి జిల్లా కేంద్రంలో అన్ని సదుపాయాలతో కూడిన వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలని, సీనియర్ సిటిజన్స్ అందరికీ వితంతువులకు 30 సంవ త్సరాల నుండి తదితరుల పెన్షనర్లు మంజూరు చేసి వారందరికీ ఆరోగ్య బీమా సదుపాయం కల్పించి వివిధ పెన్షన్లు పొందుతున్న వాళ్లందరికీ రైలులోను ఆర్టీసీ బస్సులను ఉచిత ప్రయాణ సౌకర్యం కలిగించాలని ఆయన ఈ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశాడు. రమణ రామలక్ష్మమ్మ కుమార్ వికలాంగులు ఇంటర్ మహిళలు వృద్ధులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తునికి 40 వేలు ఆర్థికసాయం



**పులివెందుల మేజర్ న్యూస్:** రెండు కిడ్నీలు చెడిపోయి, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పులివెందుల పట్టణం నగరిగుట్టకు చెందిన నంద్యాల నారాయణరెడ్డి ఆపరేషన్ ఖర్చులకోసం ఆయన భార్య పద్మావతికి ఆంధ్రప్రదేశ్ రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ 40 వేల రూపాయల చెక్కును వికలాంగుల కమ్యూనిటీ భవనం నందు జరిగిన రెడ్డి కమ్యూనిటీ సమావేశంలో అందజేశారు. అంతకుమునుపు ఆర్ సి డి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి ,జనరల్ సెక్రెటరీ ఆర్పి రెడ్డి , కోశాధికారి ఒంటెద్దు రామలింగారెడ్డి తదితరులు కిడ్నీ పేషెంట్ ఆరోగ్యం గురించి వారి భార్య పద్మావతి ద్వారా తెలుసుకొని, వారి కుటుంబాన్ని పరామర్శించి, కష్టకాలంలో గుండెనిబ్బరంతో ఉండి, ధైర్యంగా జీవించాలని, వైద్యసాయానికై రెడ్డి కుటుంబం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే పులివెందులకు చెందిన సప్తగిరి హెూటల్ రెసిడెన్సి అధినేత కంభం జగదీశ్వర్ రెడ్డి 5000 రూపాయలు వ్యాధిగ్రసస్తునికి ఆర్థిక సాయం అందజేశారు. మొట్టమొదటి సారిగా రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సమావేశానికి వచ్చి, విషయం తెలిసిన వెంటనే ఆర్థిక సహాయం చేసినందుకు కంభం జగదీశ్వర్ రెడ్డిని ఆర్ సి డి ఎస్ సభ్యులు మనస్ఫూర్తిగా అభినందించారు. దాదాపు 15 రోజుల క్రితం కిడ్నీ పేషెంట్ నంద్యాల నారాయణరెడ్డి అనారోగ్యం విషయం తెలిసి పులివెందుల రెడ్డి కమ్యూనిటీ సొసైటీ సభ్యులు దాదాపు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. రెడ్డి కమ్యూనిటీ కోశాధికారి ఒంటెద్దు రామలింగారెడ్డి వ్యక్తిగతంగా 5000 రూపాయలు సహాయం అందజేశారు. పులివెందుల ఆర్‌సిడిఎస్ కార్యవర్గ సభ్యులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, చప్పిడి కృష్ణారెడ్డి ముత్తుకూరు ప్రదీప్ కుమార్ రెడ్డి, ముత్తుకూరు రవీంద్రారెడ్డి, సగిలి విజయ్ కుమార్ రెడ్డి, చప్పిడి జగదీశ్వర్ రెడ్డి, జెఎన్‌టియూ రామ ముని రెడ్డి, ఒంటెద్దు నాగేశ్వర్ రెడ్డి, ఒంటెద్దు శంకర్ రెడ్డి, ఆర్‌టిసి సుబ్బారెడ్డి, రామాపురం గంగాధర్ రెడ్డి, ఉపాధి హామీ శ్రీనివాసరెడ్డి,కంభం ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.

## శిల్పారామంలో క్రిస్మస్ సంబరాలు




**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** స్థానిక పులివెందుల శిల్పారామంలో ఆదివారం క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయని శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శ్రీ భైరవేశ్వర ఎంటర్ప్రైజ్స్ మరియు రుచి రెస్టారంట్ వారి సౌజన్యంతో స్థానిక విజయవాడ ఎక్సలెంట్ ఇనిస్టిట్యూట్ వారి నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్, కరెస్పాండెంట్ శ్రీమతి గీత మరియు చిట్టి డ్యాన్స్ మాష్టర్ అధ్వర్యంలో వారి చిన్నారులచే క్రిస్మస్ పాటలకు మరియు సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. వాటిలో చిన్నారులు ఆలకించిన గీతాలు హెూ జింగల బేల, జింగల బేల,జింగల ఏల ధ వ్ట, సంబరాలు, మాఫీ డ్యాన్స్ క్రూ, యూదా బెత్లహేమా, విత్తనాలు మూట కట్టి, యేసే సర్వం, లింగి లింగి లింగి లింగిడి, స్వాతి రెడ్డి, ఎక్కు మామ బండి ఎక్కు మామ, నీలాకాశంలో మెరిసే, ఓ పిల్ల మౌనిక తదితర క్రిస్మస్ పాటలకు మరియు సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరెస్పాండెంట్ శ్రీమతి గీత, నృత్య శిక్షకుడు చిట్టి, పరిపాలనా అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డా: కళ్యాణ్ చక్రవర్తి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇడుపులపాయ నందు ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మర్యాదపూర్వకంగా కలిసి తమ సేవలను గుర్తించి బోర్డు డైరెక్టర్గా ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తాను



పర్యటించిన మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల స్థితిగతులను ఓ నివేదిక ద్వారా సీఎం కు అందజేయడం జరిగిందని, అందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అలాగే పోరుమామిళ్ల గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఎక్సరే ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని కోరారు.

## గత జ్ఞాపకాలే ఘనం

**పులివెందుల మేజర్ న్యూస్:** వర్తమానంలో వడిదుడుకులు మరియు భవిష్యత్తు ఆశాజనకంగా ఉన్నప్పటికీ గత జ్ఞాపకాలే ఘనమని సోమవారం నిర్వహించినటువంటి పూర్వపు విద్యార్థుల ముందస్తు నూతన సంవత్సర వేడుకల్లో పూర్వపు విద్యార్థులు పేర్కొన్నారు. సోమవారం క్రిస్మస్ మరియు నూతన సంవత్సర ముందస్తు వేడుకల్లో భాగంగా 19 91-92 లో విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించినటువంటి పూర్వపు విద్యార్థులు స్థానిక పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ చిన్ననాటి స్నేహానికి చిరునామాగా నిలువగా పూర్వపు విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడంతో ఎంతో ఆనందంలో మునిగిపోయారు, చిన్ననాటి కబుర్లు మరియు ఆనాటి మధుర జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగాలని ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు ఎంత ఎక్కువగా నిర్వహించుకుంటే అంత మానసిక ఉల్లాసం మన సొంతం అవుతుందని ఈ సందర్భంగా గురువులను స్మరించుకుంటూ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ కేక్ కట్ చేసి ఒకరినొకరు ఆత్మీయత అనురాగాలతో తినిపించుకున్నారు. ఈ కార్యక్రమాలలో 1991 92 10వ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా వాజ్ పేయ్ జయంతి వేడుకలు



**వేంపల్లె మేజర్ న్యూస్:** మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్ పేయ్ జయంతి వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక మధర్ థెరిస్సా అనాధ వృద్దాశ్రమంలో కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. అలాగే వృధ్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ సడక్ యోజన పథకం కింద ప్రతి మారుమూల గ్రామాల్లో రహదారుల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా పోక్రాన్ అణుపరిక్షలు విజయవంతంతో ప్రపంచ దేశాలకు భారతదేశ శక్తి సామర్థ్యాన్ని తెలియజేశారన్నారు. అవినీతి రహిత పాలన అందించారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రధాని మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. దశాబ్దాల తరబడి అనేక సమస్యాత్మక సమస్యలను సామరస్యంగా పరిష్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుష్మా, సునీల్, ప్రసాద్ రెడ్డి, సుమన్, చంద్ర, రవితేజ, మాధవ, జగదీష్, నాగేంద్ర, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో...



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్ పాయ్ జన్మదిన సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలు జపించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా రాజంపేట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మాతృభూమి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి, దేశ అభివృద్ధికి బాటలు పరచి, ప్రపంచానికి భారత్ శక్తిని తెలియజేసిన మనందరి ప్రియతమ నాయకులు, మార్గదర్శకులు, మాజీ ప్రధానమంత్రి వర్యులు, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి గారు వారు అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశ అభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తి తన జీవితం మొత్తం దేశానికి పార్టీకి అంకితం చేసిన గొప్ప వ్యక్తి కవి రచయిత మంచి పరిపాలన అధ్యక్షుడు గా ఈ దేశానికి సేవలందించిన మహోన్నత వ్యక్తి వారు జీవితం నేటి యువతకు ఆదర్శం బిజెపి వారి జన్మదిన పురస్కరించుకొని సుపరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి కిసాన్ మోర్చా పూర్వ జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాసులు పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్ బిజెపి రాజంపేట మండలం ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు బీజేవైఎం రాష్ట్ర నాయకులు పి సూర్యచంద్ర బిజెపి నాయకులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజపేయికి ఘననివాళి

**మైదుకూరు మేజర్ న్యూస్:** భారతీయ జనతాపార్టీ మైదుకూరు భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి గారి 99 వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మైదుకూరు మండల బిజెపి పార్టీ ఘన నివాళి అర్పించారు, పరిపాలన లో అనేక మార్పులు చేసి, దేశం లో రహదారులు ను అభివృద్ధి చేసి, శాంతి కోసం పాకిస్థాన్ తో చర్చలు జరిపిన శాంతి దూత, భారత మాత ముద్దు బిడ్డ అటల్ బిహారీ వాజపేయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏవి సుభన్న , మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ మాచ నూరు సుబ్బరాయుడు, ప్రతాప్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాజ మోహన్ రెడ్డి, రామ కృష్ణ, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.







## ముఖ్యమంత్రికి... ఘన వీడ్కోలు

**కడప బ్యూరో మేజర్ న్యూస్:**కడప,డిసెంబర్,25 : జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా గోపవరం, కడప, ఇడుపులపాయ, సింహాద్రిపురం, పులివెందుల పర్యటన పూర్తి చేసుకొని 1.35 గంటలకు కడప విమానాశ్రయం కు చేరుకొని తిరిగి గన్నవరం విమానాశ్రయానికి 1.47 గంటలకు విమానం లో బయలుదేరి వెళ్లిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన వీడ్కోలు లభించింది. సోమవారం కడప విమానాశ్రయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, డి ఐ జి శాంతిల్ కుమార్, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జడ్పి చైర్మన్ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ వైస్ ఛైర్మన్ జకీయా ఖానం, ఎమ్మెల్సీలు పి. రామసుబ్బారెడ్డి, ఎం. వి. రామచంద్రా రెడ్డి, రమేష్ యాదవ్, ఎమ్మెల్యేలు పి. రవీంద్రనాథ్ రెడ్డి, దాసరి సుధ, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, రాష్ట్ర ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మండలి ప్రధాన సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సంబటూరు పి. శివప్రసాద్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ అధికారులు శ్రీనివాస్, సురేష్ ఇతర నాయకులు అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన వీడ్కోలు పలికారు.



## మాజీ ప్రధాని వాజ్పేయి 99వ జన్మదిన వేడుకలు



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 99వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పులివెందుల అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేష్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి వాజ్పేయి ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి రాజకీయ నాయకుల అందరికీ ఆదర్శంగా నిలిచారు. అనంతరం జిల్లా బిజెపి అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజశేఖర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులురాష్ట్ర మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,సంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్ , మరియు వాజ్పాయ్ పగడాల రాజశేఖర్, రామిరెడ్డి, దస్తగిరి, పాల్గొన్నారు.

## చిట్వేలులో ఘనంగా క్రిస్మస్ సంబరాలు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండలంలో ఉన్న చర్చిలలోఅత్యంత కరుణామయుడు విశ్వ మానవులకి ప్రేమ సందేశాన్నిచ్చిన గొప్ప యోధుడు శత్రువులను హాని చేసే వ్యక్తులను కూడా హక్కు నా చేర్చుకున్న గొప్ప భగవత్ స్వరూపుడు ఏసుక్రీస్తు కొలువు ఉండే మందిరాలు ఈరోజు భక్తులతో కిటకిటలాడాయని చెప్పవచ్చు ప్రభువు జన్మదినాన్ని అత్యంత పవిత్రంగా భావించి ఆరోజు ఎంతో నిష్టతో శత్రువులను కూడా ప్రేమించాలన్నటువంటి మనస్తత్వం గల గొప్ప విలువలు ఆ మతంలో మాత్రమే సాధ్యం వాళ్లు ప్రార్థన చేసేటప్పుడు ప్రపంచమంతా సుఖశాంతు సుఖ సంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో అందరూ బాగుండాలని కోరుకుంటారు ప్రభువు జన్మదినం రోజున క్రిస్మస్ సంబరాలుమండలంలో వైభవంగా జరిగాయి

## మైదుకూరులో...

**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు నియోజకవర్గం లోని దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలో ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. పసులపాకలో యేసు జన్మించాడని ఆకాశంలో నక్షత్రం వెలుగు చూపిందని దేవదూతలు సమాచారం అందించారని ఇది తెలుసుకున్న జనులు సంతోషంతో కానుకలు అందించారని చర్చికి ఆవరణంలో రంగురంగుల విద్యుత్ దీపాలలో పసులపాక క్రీస్తు ఆనవాళ్లుగా ఏర్పాటుచేసి కోలాటం చిన్నపిల్లల నాటకాలతో డ్యాన్సులతో అలరించారు. ఉదయం నుంచి ప్రార్థన ఆరాధనలతో క్రీస్తు పుట్టుక కారణాలను సంఘానికి వివరిస్తూ ఆటపాటలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించి క్రీస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ చేసి బానసంచారం కాల్చడం జరిగింది.



## భాజపా పట్టణాధ్యక్షుని కార్యాలయంలో వాజ్పేయ్ జయంతి వేడుకలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి పుట్టినరోజును సుపరిపాలన దివాసుగా ప్రకటించిన నేపథ్యంలో సోమవారం వాజ్పేయ్ పుట్టినరోజును ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడి వంకధార నరేంద్ర రావు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సి వి విజయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, పరమేశ్వరరావు, చెన్న మోహన్, వెంకటసుబ్బయ్య, జనార్ధన్ ఇటుకల నరసింహ, ప్రకాష్, గౌరీ శంకర్, రవి, కే గురు ప్రసాద్, సతీష్ రెడ్డి, మహమ్మద్ గౌస్, బోర్ రెడ్డి సుధాకర్ రెడ్డి బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## అంగన్ వాడీల డిమాండ్లను పరిష్కరించాలి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** అంగన్వాడి ఆయా వర్కర్ల సమ్మె 14 వ రోజు కు చేరుకున్న సందర్భంగా సోమవారం ప్రొద్దుటూరు తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగుతున్న ధర్నాకు మద్దతుగా ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. కనీసవేతనం 26 వేల రూపాయలను చెల్లించాలన్నారు. పదవీవిరమణ ప్రయోజనాలను కల్పించాలని, పని ఒత్తిడి తగ్గించాలన్నారు. అంగన్వాడీల సమ్మెకు ఎపిటిఎఫ్ మద్దతు తెలియచేస్తుందన్నారు.



## వివాహ వేడుకలకు హాజరైను సీఎం జగన్

**-మైదుకూరులో జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ దస్తగిరి నివాసంలో ఆయన కుమారుడు, కుమార్తెల వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిను సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**

**మైదుకూరు మేజర్ న్యూస్:**మైదుకూరులోని బద్వేల్ రోడ్ లోని ఉదయగిరి కాలనీ ఉన్నటువంటి వైస్సార్ జిల్లా వక్స్ బోర్డ్ చైర్మన్, మదీనా దస్తగిరి కుటుంబంలో జరిగే వివాహ మహోత్సవానికి డిసెంబర్ 25వ తేదీ సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటలకురాష్ట్రముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నుండి మైదుకూరు కి హెలికాప్టర్లో ల్యాండ్ కావడం జరిగింది. మైదుకూరులోజరిగే జిల్లా వక్స్ బోర్డ్ చైర్మన్, మదీనా దస్తగిరి తన కుటుంబంలో జరిగే కుమారుడు,యూనుస్ మరియు తన ఇద్దరు కుమార్తెల పెళ్లి సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగింది. మదీనా దస్తగిరి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించడం జరిగింది. మదినా దస్తగిరి కుటుంబంలో జరిగిన వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరగగా ముఖ్యమంత్రి రాకతోమరింత సంతోషపూరితమైన ఆనందం రెట్టింపు అయింది. భారీ బంధువుల జన సమూహాల మధ్య అద్భుతమైన వంటకాలతో బంధువులంతా విందు ఆరగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్లమెంట్ మైనారిటీ మంత్రి అంజద్ భాష, కడప జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు, మైదుకూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే,శెట్టిపల్లిరఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు బంధువులు వివాహ వేడుకలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## రేపు మండల సర్వసభ్య సమావేశం: ఎంపీడీవో జగదీశ్వరరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రేపు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రేపు బుధవారం ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి అధ్యక్షులు సమావేశం జరుగునని ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. కావునా మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సంబంధిత ప్రజాప్రతినిధులు హాజరు కావాలని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలం కావడంతో మంచినీటి సమస్యపై చర్చించడం జరుగుతుందన్నారు. అలాగే సంబంధిత అధికారులు తమ శాఖ పత్రాలను తీసుకొని సమావేశం కు హాజరు కావాలని తెలిపారు.

## వీరభద్ర స్వామి వారికి పల్లకి సేవ



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరొందిన రాయచోటిలోని శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా సాయంత్రం శ్రీ వీరభద్ర స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవం నందు కన్నడ భక్తులతోపాటు స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం శంకరయ్య స్వామి, కృష్ణయ్య స్వామి, చంద్రశేఖర్ స్వామి, శశిధర్ స్వామి, నాగేశ్వరయ్య స్వామి, మల్లికార్జున స్వాములు భక్తులందరికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో రమణారెడ్డి, పాలకమండలి సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట నగర పంచాయతీతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీ.కొత్తకోట లోని నందిశెట్టి వీధి రంగసముద్రం రోడ్డులోని చర్చిల తోపాటు శంకరాపురంలోని ఐఈసీ చర్చిలో యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ ఆరాధనోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బైబిల్ పరీక్ష, వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. భక్తులందరికీ చక్కని విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సహోదరులు శేషాద్రి బాబు, సహోదరి జలజమ్మ, క్రిస్మస్ సందేశం ఇచ్చారు. చక్కని క్రైస్తవ భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో వెన్నెల, రమణ, జోసెఫ్ రెడ్డి, బెంజిమిన్, శివయ్య, ఫిలిప్ శంకర్, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మికంగా ముందుకు సాగుతున్న వెల్లాల క్షేత్రం

**రాజుపాళెంమేజర్ న్యూస్:** హనుమత్ వ్రతం సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలతాళ భజన పోటీల్లో జై జై వీర హనుమాన్ అంటూ భక్తి పారవశంతో ఆలపించిన గీతాలతో వెల్లాల పుణ్యక్షేత్రం మారు మోగింది .గత రాత్రి నుంచి ప్రారంభమైన ఈ పోటీలు సోమవారం ఉదయం వరకు కొనసాగాయి. వివిధ ప్రాంతాల నుంచి 44 భజన బృందాలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తాదులతో తాళ భజనను తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎంతో భక్తి ప్రవర్తలతో ఆలకించిన భజన గీతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ తాళ భజన పోటీల్లో శ్రీ సీతారామ భజన బృందం అనంతపురం జిల్లా యల్లనూరు మండలం కూచివారిపల్లె గ్రామ భజన బృందం సభ్యులు ప్రథమ బహుమతిగా రూ 40 వేలు గెలుపొందారు. రెండవ మూడవ బహుమతికి సరి సమానంగా మార్కులు రావడంతో అనంతపురం జిల్లా శ్రీ చిన్న కదరయ్య భజన బృందం, కడప జిల్లా ఆర్ టిపిపి శ్రీ అభయాంజనేయ భజన బృందానికి ఒక్కొక్కరికి రూ 25 వేలు అందించారు. నాలుగవ రూ 15 వేలు శ్రీ వెంకటేశ్వర భజన బృందం నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం శంకరాపురం, ఐదవ రూ 12 వేలు శ్రీ మూల పెద్దమ్మ భజన బృందం ఉయ్యాలవాడ మండలం, ఆరవ రూ 10 వేలు శ్రీ చౌడేశ్వరి భజన బృందం లక్షుం పల్లె, ఏడవ రూ 9 వేలు శ్రీరామ భజన బృందం అనంతపురం జిల్లా నార్పల మండలం వెంకటం పల్లి, ఎనిమిదవ 8 వేలు శ్రీ కనకదుర్గ భజన బృందం కడప జిల్లా కాజీపేట మండలం సుంకేసుల, తొమ్మిదవ 7 వేలు శ్రీ పర్ణిపురం శ్రీ మల్లికార్జున బృందం, పదవ 6 వేలు శ్రీ అశ్వత్థ నారాయణ స్వామి భజన బృందం కడప జిల్లా రాజుపాళెంమండలం అర్కట వేముల



పదకొండవ రూ 5 వేలు శ్రీ రామాంజనేయ భజన బృందం నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం పెట్నికోట, పన్నెండు వ రూ4 వేలు శ్రీ నీలకంటేశ్వర భజన బృందం పుల్ల సమ్మి, పదమూడవ రూ 3వేలు శ్రీ దైవజ్ఞ భజన బృందం తెలంగాణ రాష్ట్రం రాయిని పల్లి,పదనాలుగవరూ2వేలు శ్రీరామ భజన బృందం కడప జిల్లా పెద్దమడియం మండలం తిరుపాల్ దిన్నెపదహైదవరూ1,000 శ్రీ దత్తాత్రేయ భజన బృందం అనంతపురం జిల్లా పామిడి బహుమతులను గెలుచుకున్నారు అంతేకాకుండా ఉత్తమ గాయకురాలు, గాయకుడు, కోరస్ ,తబలిస్ట్ ,హార్మోనియం ఒక్కొక్కరికి రూ1,000 చొప్పున అందించారు న్యాయ నిర్ణేతల సమక్షంలో ఈ పోటీలు జరిగాయి మండల వైసీపీ నాయకుడు కానాల బలరామిరెడ్డి రెడ్డి భజన బృందం సభ్యుని ,ఈతాళ భజనకు సహకారం అందించిన దాతలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కానాల విజయలక్ష్మి, పగడాల సర్పంచ్ రాధ, వెంకటరెడ్డి, సుదర్శన్ రెడ్డి, దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ అర్చకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## చైతన్య ఆశ్రమంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందమయం

**- జనసేన ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి మరియు మదనపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ గంగారపు స్వాతిల ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం ఆధ్వర్యంలో జనసేన నాయకులు కార్యకర్తలు వీరమహిళలతో కలిసి మదనపల్లి పట్టణం,దేవత నగర్ లోని చైతన్య అనాథ ఆశ్రమంలో వృద్ధులు,పిల్లలతో కలసి క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జంగాల శివరాం మాట్లాడుతూ జనసేన పార్టీ తరుపున పదిమంది సంతోషంగా ఉండాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏవయితే సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారో,అదేబాటలో మదనపల్లి జనసేన పార్టీ తరుపున మేము కూడా సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శి కావలి రెడ్డెమ్మ,రూరల్ మండలం ఉపాధ్యక్షులు చంద్రశేఖర,పట్టణ ఉపాధ్యక్షులు కుమార్,లవన్న,పట్టణ సెక్రటరీ జనార్ధన్,పట్టణ సెక్రటరీ కొల్ల నాగవేణి రాయల్,గిరి తదితరులు పాల్గొన్నారు.

## లోకరక్షకుడు ఏసు ప్రభు



**సిద్దవటం మేజర్ న్యూస్:**ప్రభువైన ఏసుక్రీస్తు లోకాన్ని రక్షించేందుకు లోకరక్షకుడై దివినుంచి భువికి వచ్చారని సిద్దవటంలోని గ్రేస్ ప్రార్థనా మందిరం పాస్టర్ యోహాన్ అన్నారు. సిద్దవటం మండలం లోని ఉప్పరపల్లె, భాకరాపేట, బెటాయలిన్ ఎదురూగా. బైబిల్ మిషన్ స్వస్థత శాలలో, శాంతినగర్, సిద్దవటంలోని ఎగువపేట, దిగువపేట. ఎస్. రాజంపేట, వంతాటిపల్లె, టక్కోలి, కడపాయపల్లె, నిర్మల గిరికాలనీ, వెలుగుపల్లి, జ్యోతి గొల్లపల్లి మరి కొన్ని గ్రామాల లోని చర్చిలలో సోమవారం క్రిస్మస్ పండుగను క్రైస్తవులు భక్తిశ్రద్ధతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిద్దవటం దిగువపేటలోని గ్రేస్ ప్రార్థనా మందిరంలో ఫాస్టర్, యోహాన్ మాట్లాడుతూ ఏసుప్రభువు కరుణామయుడై పాపులను రక్షించేందుకు వచ్చారన్నారు. క్రైస్తవ లోకానికి క్రీస్తు పుట్టుకను మించిన ఆనందం మరొకటి లేదని ఆయన అన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలను చేసి పిల్లలచే కేక్కు కట్ చేయించారు. తదనంతరం మహిళలకు చీరల్లు పంపిణీ చేశారు.

## వైభవంగా సాగిన కలశ యాత్ర

**వల్లూరు మేజర్ న్యూస్:** శ్రీ వేదమాత గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాయత్రి మహా యజ్ఞంలో భాగంగా సోమవారం కలిశ యాత్ర ప్రారంభమైంది. కడప- తాడిపత్రి రోడ్డులోని అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి ఈ కలశాలను తీసుకువచ్చారు.వల్లూరు గ్రామం పుష్పగిరి రోడ్డులో జరగబోయే అఖిల విశ్వ గాయత్రి పరివార్ వ్యవస్థాపకులు వేదమూర్తి తపోనిష్ట పండిత శ్రీ రామ శర్మ ఆచార్య ఆధ్వర్యంలో మంగళవారం గాయత్రి మహా యజ్ఞాన్ని నిర్వహిస్తారు. ఈ మహా యజ్ఞంలో దంపతులు పాల్గొనాలని లేకపోతే ఒకరైన పాల్గొనవచ్చు అన్నారు. లోక కళ్యాణార్థం జరిగే ఈ మహా యజ్ఞం వల్ల వాతావరణ పరిష్కారం, రోగ నివారణ సద్బుద్ధి కలుగుతుంది అన్నారు. భూమిని స్వర్గంగా తయారు చేయాలనే భావనతో హరిద్వార్ బృందం యజ్ఞాన్ని నిర్వహిస్తున్నారు.





## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :**క్రిస్టమస్ పండగ సందర్భంగా వైఎంఆర్ కాలనీ అన్నమ్మ హాస్టల్ వద్ద గల గోల్డెన్ జూబ్లీ టౌన్ సి ఎస్ ఐ చర్చిలో సోమవారం పాల్గొన్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రార్థనలు నిర్వహించిన పాస్టర్లచే ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకుడు స్నూకర్ భాస్కర్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** క్రైస్తవుల పర్వదినం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సిఎస్ఐ,జెసిఎం చర్చి,ఇమ్మానుయేల్ మినిస్ట్రీస్ చర్చి కమిటీ ఆహ్వానం మేరకు మాజీ శాసనసభ్యులు,తెలుగుదేశం నాయకులు షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరై క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా అక్కడికి విచ్చేసిన క్రైస్తవ సోదరీ,సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైస్తవ సోదరులతో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ సర్వమానవ సమానత్వం,సౌభ్రాతృత్వమే ఏసుక్రీస్తు జీవిత సారాంశమన్నారు. ఆయన చూపిన కరుణ,దయ,శాంతి మార్గాల్లో మానవాళి నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నాదెళ్ల శివ,షంషీర్,గిరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు పుట్టుకే క్రిస్మస్: ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్**: క్రీస్తు పుట్టుకే క్రిస్మస్ పండుగ వేడుక అని రైల్వే కోడూరు శాసనసభ్యులు కోరమెట్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం రైల్వే కోడూరు పట్టణంలోని స్థానిక టోల్గేట్ వద్ద లూథరన్ చర్చి నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా రైల్వే కోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీస్తు పుట్టుక క్రిస్మస్ వేడుకని ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను, ఈ సోమవారం జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. సోమవారాన్ని పండుగను అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం పాస్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి పంజం సుకుమార్ రెడ్డి రామిరెడ్డి ధ్వజారెడ్డి ,హేమన వర్మ , ఉప సర్పంచ్ తోట శివ సాయి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొరముట్ల శ్రీనివాసులను ఇతర ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. అలాగే రైల్వే కోడూరు లోని లూథరన్ చర్చి నందు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు చర్చి పెద్దలు భాను, ప్రకాష్, సాల్మన్, రాజరత్నం, ప్రభాకర్, సూర్య ప్రకాష్ నాయుడు, అమర్,కూని చంద్రయ్య, దినేష్ నాయుడు, చిగురుపాటి శంకర,హరి తదితరులు పాల్గొన్నారు.అలాగే కొల్లం గంగిరెడ్డి మాట్లాడుతూ గతంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు, శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి కాలి నడకన భక్తులకు అన్నదానం, క్రైస్తవులకు అన్నదానం చేసి సర్వమత సమ్మేళనంగా వారి సేవకు పాత్రుడైయ్యానని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరెన్నో సంఘ సేవ కార్యక్రమాలను చేపడతానని క్రైస్తవులకు అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ హరి, ఆకేపాటి రంగారెడ్డి మౌలా, రంగా తోపాటు వైసీపీకి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ వాలీబాల్ పోటీలు

**- టిడిపి మాజీ సర్పంచ్ తుమ్మల వెంకట కొండారెడ్డి**



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు నియోజకవర్గం లోని దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలో తెలుగు దేశం పార్టీ తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ తుమ్మల వెంకట కొండారెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ శుభ సందర్భంగా యూత్ కు శుభాకాంక్షలు తెలుపుతూ దళితవాడలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొని గెలుపొందిన యువతకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరి ప్రజలకు గాని యువతరానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని మాపై అభిమానం చూపే ప్రజలకు అభిమానులకు మా కుటుంబం ఎప్పుడు సపోర్టుగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపాడు యూత్ జేష్టది మధు,జేష్టది సునీల్,జేష్టది దాసు జేష్టది ప్రవీణ్ కుమార్,జేష్టది భరత్,జేష్టది చిన్న,జేష్టది మనీష్,జేష్టది రవిరాజా,జేష్టది చిన్న చెన్నయ్య, జేష్టదినాని,జేష్టది వినోద్, శ్రీపతి పృథ్వీ,జేష్టది వినయ్,తామస్, బోనం రాజు,జేష్టది చరణ్, చెన్ రాయుడు, రామచంద్ర పాల్గొన్నారు.

## ప్రభువు దీవెనలతో నియోజక వర్గ ప్రజలు ఆనందంగా ఉండాలి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు నియోజకవర్గంలోని ప్రజలు ప్రభువు దీవెనలతో అందరూ చల్లగా ఉండాలని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు సోమవారం జమ్మలమడుగు మునిసిపాలిటీ పరిధిలోని టౌన్ చర్చిలో క్రైస్తవ సోదరులతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి యేసుక్రీస్తు ఇచ్చిన శాంతి సందేశం ప్రతిఒక్కరూ సన్మార్గంలో నడవడానికి,తద్వారా మన జీవితాన్ని మంచి నడవడికతో సాగించడానికి ఎంతో తోడ్పడుతుంది అన్నారు.ప్రతి ఒక్కరూ ఆయన చెప్పిన జీవిత సత్యాలను పాటించాలన్నారు. అనంతరం టౌన్ చర్చిలో ప్రార్థనల కొరకు వచ్చిన ప్రజలను పేరు పేరున పలకరిస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.టౌన్ చర్చి పాస్టర్ కూడా భూపేష్ రెడ్డి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే గా గెలుపొందాలని ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,తెలుగుదేశం పార్టీ క్రైస్తవ సోదరులు,ప్రజలు పాలొన్నారు







## భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ పండుగ

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** పట్టణంలో క్రిస్మస్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు క్రైస్తవ సోదరులు.సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలోని సియస్ఐ క్రైస్ట్ టౌన్ చర్చీ నందు అర్ధరాత్రి నుండి క్రైస్తవులు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. సోమవారం ఉదయం క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా రెవరెండ్ జి.అరుణ్ బాబు ప్రత్యేక క్రిస్మస్ సందేశం ఇచ్చారు.యేసుక్రీస్తు ప్రభువుల వారు నర రూపియై భువిలో జన్మించాడని అన్నారు.మానవులను పాపం పరిహారార్థం యేసుక్రీస్తు ఈ లోకంలో జన్మించాడని అన్నారు. కావునా ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు చూపిన శాంతి మార్గం లో నడవాలని అన్నారు. ఈ ప్రత్యేక ప్రార్థనలలో చర్చీ కార్యదర్శి మదుకుమార్ కోశాధికారి సురేంద్ర నాథ్, మరియు సంఘం పెద్దలు గంధం బాబు,ఐజె మెరిన్,శీలం రాజు,పొన్నతోట జయన్న, మంచాల బాబు, ఐజె ప్రసాద్,సిహెచ్ రాణి,జ్యోత్స్న,ఇమ్మానుయేల్, శ్యాం బాబు తదితరులు పాల్గొన్నారు.

## లోక రక్షణ కోసమే క్రీస్తు జననం



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** లోక రక్షణ కోసమే క్రీస్తు జననం అని, ప్రేమ తత్వమే క్రీస్తు సందేశం అని సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చ్ రెవరెండ్ ఫాదర్ విజయ్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని లక్కిరెడ్డిపల్లి సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి,లూథరన్ చర్చి,మద్దిరేవుల చర్చి, మిస్పా చర్చి మరియు ప్రొటెస్టెంట్ సంఘాల చర్చిలలో క్రీస్తు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులకు ప్రధానమైన పండుగ కావడంతో మండలంలోని అన్ని చర్చిలు సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో ముస్తాబయ్యాయి.ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి నందు ఫాదర్ విజయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దివ్యబలి పూజ నిర్వహించి క్రీస్తు సందేశాన్ని ప్రజలకు అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీస్తు జగతికి జ్యోతిగా జన్మించారన్నారు.ఫ్రాన్సిస్ పోప్ ఈ ఏడాదినీ దివ్యకారుణ్య సంవత్సరంగా ప్రకటించారన్నారు.మనుషుల పాపాలను కడిగేందుకు ఏసుప్రభువు తన రక్తం చిందించారన్నారు.అలాంటి ఏసును భక్తిభావాలతో ప్రార్థించడంతోపాటు ఆయన బాటలో నడుచుకోవాలని చెప్పారు.అలాగే శాంతి, సామరస్యాలకు ప్రతీక అయిన క్రిస్మస్ సందర్భంగా పలువురు క్రైస్తవ సోదరులు సేవాకార్యక్రమాలు కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదర సోదరీమణులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు అనుసరణీయం

**-క్రిస్మస్ వేడుకలలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** క్రీస్తు బోధనలు అనుసరణీయమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రాయచోటి పట్టణంలోని గుణ్ణికుంట్ల క్రాస్ రోడ్డునందున్న హెబ్రోనా చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యేముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఎంఎల్ఏచేత కేక్కట్ చేయించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యేని ఘనంగా సత్కరించి పవిత్రమైన గ్రంథం బైబిల్ను అందించారు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ, శాంతి, సంతోషాలుకు ప్రతీక క్రిస్మస్ అని పేర్కొన్నారు.నియోజక వర్గ ప్రజలకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలును తెలిపారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, నోవాదాస్, బర్న దాస్, మోషే,డేవిడ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా వీరబల్లిలోని చర్చి లో వీఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సురేంద్ర రెడ్డి కేక్ కట్ చేసి పంచి పెట్టారు.అక్కడ విచ్చేసిన అందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన తో పాటు సంస్థ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా చీరలు పంపిణీ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండల పరిధిలోని, మంగంపేట ఆర్.ఆర్-1.కొత్త మంగంపేటలో వెలసియున్న రెండు చర్చీలలోను క్రిస్టియన్ పండుగను పురస్కరించుకొని , ప్రార్థనలు కు వచ్చిన ఆడపడుచులు కు అండగా నిలిచి వందలాది మందికి చీరలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం చర్చీల్లో ఉన్న పాస్టర్ లు మాట్లాడుతూ, తల్లెం. భరత్ కుమార్ రెడ్డి అను మీరు, మా పండుగను దృష్టిలో ఉంచుకొని వందలాది చీరలను అక్క, చెల్లెళ్లకు పంపిణీ చేశారంటే, ఆ ప్రభువే మీకు అండగా నిలిచి, మీ కుటుంభ సభ్యులను చల్లగా చూడాలని ప్రభువుకు, ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉన్నాము. అంతే కాకుండా మీలాంటి దయగల హృదయంతో మా చర్చిలో పండుగను పురస్కరించుకొని, మాచర్చీలో ఎంతోమంది కొత్త బట్టలు ధరించాలన్న ఉద్దేశ్యంతో అందరికి సమానంగా అందజేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని వారు అన్నారు.ఈ కార్య క్రమంలో లితల్లెం. భరత్ కుమార్ రెడ్డి దేసూరి వెంకట సుబ్బారెడ్డి , నరసింహ రాజు, వాల్మీకి శ్రీనివాసులు, జి. శివమణి, బత్తల లక్షుమయ్య, సలీం, కులయప్ప, శ్రీకాంత్, కరీముల్లా , కమాల్ బాషా , వెంకటేష్, సుబ్రహ్మణ్యం, లతా, మనీన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ముద్దనూరు, మేజర్న్యూస్:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని చర్చిలలో సోమవారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక సిఎస్ఐ, ఎస్పీజీ (సిఎస్ఐ)ఆర్ సిఎం,హెబ్రోను, మన్నా,హొసన్నా ప్రార్థనా మందిరాల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఎల్ ఎమ్ కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చిలో పాస్టర్ రెవరెండ్ దేవసహాయం, నాలుగు రోడ్ల రహదారి లోని ఎస్పీజీ (సిఎస్ఐ)చర్చిలో పాస్టర్ రెవరెండ్ సంతోష్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం క్రిస్మస్ యొక్క పర్వదినం గురించి భక్తులకు వివరించారు. ఏసు క్రీస్తు నడచిన మార్గం చేసిన భోదనల గురించి బోధించారు.చిన్నారులు నృత్యాలు చేసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలుతో అలరించారు.క్రిస్మస్ సందర్భంగా చిన్నారులకు,మహిళలకు,యువతకుకబడ్డీ,బాల్ బ్యాట్మింటన్,రన్నింగ్, లాంగ్ జంప్, మ్యూజికల్ ఛైర్స్ పలు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు.

వంగిమల్ల లో క్రిస్మస్ వేడుకలు

## వీరబల్లిలో...

**వీరబల్లి మేజర్ న్యూస్:** వీరబల్లి మండలం వంగిమల్ల చర్చి మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో స్థానికులు చెన్నూరు పవన్ , ఊపదేశి కిరటప్ప ఆహ్వానం మేరకు పాల్గొన్న గుదె నాగార్జున మాట్లాడుతూ నేడుప్రపంచం మానవాళికి శాంతి చేకూరాలని, ప్రేమ,దయ మార్గం చూపిన యేసుప్రభు బోధనలు ప్రతీ ఒక్కరికి ఆచరణీయమని అన్నారు. ఆనంతరం స్థానికులు ఏర్పాటుచేసిన ఆన్నదాన కార్యక్రమం కు గుదె నాగార్జున బియ్యం ప్యాకెట్ ను, ఏన్ టి ఆర్ సేవా సమితి కువైట్ ఆధ్యకుడు చుండు బాలరెడ్డెయ్య నాయుడు చికెన్ వితరణ చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రిని ప్రజాకోర్టులో దోషిగా నిలబెడతాం

## -ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్..



**కమలాపురం మేజర్ న్యూస్:**రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికులు 14 రోజులుగా చేస్తున్న సమ్మె ను రాష్ట్ర ముఖ్యమంత్రి విరివింప చేయాలని ఆలోచన చేయకపోగా అంగన్వాడీల సమ్మెను పక్కదారి పట్టించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నాడని అంగన్వాడీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రి ని ప్రజా కోర్టులో పెడతామని ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవిలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు, సోమవారం కమలాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ఏర్పాటుచేసిన అంగన్వాడీల సమ్మె లో భాగంగా రిలే నిరాహార దీక్షలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు, ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తూ మాతా శిశు మరణాలను తగ్గిస్తూ తల్లి బిడ్డ సంరక్షణ పేరుతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ తోపాటు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు తెలియజేస్తూ గ్రామాల్లోని తల్లులకు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు వారి ఆరోగ్య సంరక్షణనుచూస్తూ సేవలందించుతున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ధోరణి సరికాదన్నారు, రాష్ట్రంలో ఒక వైపు అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపు ధోరణికి పాల్పడడం సరికాదన్నారు, సమస్యను సాలకూలింగా పరిష్కరించకుండా 14 రోజులు గడుస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి మొండి వైఖరి కార్మిక వర్గాన్ని నిరుత్సాహపరిచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణం అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించి కనీస వేతనం అమలు చేయడంతో పాటు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిట్యూని ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని జీతంలో సగం పెన్షన్ రూపంలో అందించాలని వారి న్యాయమైన సమస్యల పరిష్కారం వైపున రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రయాణించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను ఉదృతం చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్ కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు రాణి ప్రాజెక్టు నాయకురాలు జ్యోతి సులోచన భవాని లక్ష్మీదేవి విజయలక్ష్మి ప్రభావతి శుభ రత్న శివమ్మ తదితరులు పాల్గొన్నారు ఈరోజు దీక్షలో 14 మంది పాల్గొనడంతో పాటు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ కేకులు కట్ చేసి కార్మికలకు పంచడం జరిగింది.

## కాంగ్రెస్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

## పేద ప్రజలకు దుస్తుల పంపిణీ



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం జరిగిన ఈ వేడుకలలో శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పేదలకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రజలతో పాటు పులివెందుల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రతి ఒక్కరూ శాంతి దూతగా ఉండి సమాజంలో శాంతిని నెలకొల్పాలని కోరారు. ఇతరులకు సహాయపడుతూ పరుల మేలు కోరుకోవడమే బైబిల్ ప్రధాన సారాంశం అని ప్రతి క్రిస్టియన్ బోధనలను అనుసరించి ప్రవర్తించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వడానికివెళ్తున్న అంగన్వాడి లను అడ్డుకున్న పోలీసులు



**మైదుకూరు మేజర్ న్యూస్:**, 14వ రోజు అంగన్వాడి సమ్మె సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి వినతి పత్రం ఇచ్చేందుకు వెళుతున్న నేపథ్యంలో పోలీసులు అంగన్వాడీలను అడ్డుకోవడం దొబ్బడం చాలా దుర్మార్గమని సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి జి శివకుమార్ మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రానైట్ ఐదు లక్షలు ఇవ్వాలని మినీ సెంట్రల్ ని మెయిన్ సెంటర్గా చేయాలని ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ని రద్దు చేయాలని ఈ న్యాయమైన డిమాండ్స్ ని పరిష్కరించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి వినతి పత్రం ఇచ్చేందుకు ఎండిఓ ఆఫీస్ దగ్గర నుండి 80 మంది సీఎంని కలిసేందుకు వెళ్లగా 90 మంది అంగన్వాడి లను పోలీసులు అడ్డుకోవడం జరిగింది ఈ నేపథ్యంలో అంగడి వాళ్ళను తీవ్రంగా తోయడం లాగడం చేయడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నరసింహులు అంగన్వాడి యూనియన్ లీడర్స్ ధనలక్ష్మి వెంకటసుబ్బమ్మ చెన్నమ్మ లక్ష్మీదేవి శ్యామల సాయి లక్ష్మి గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్మశానవాటికలు సుందరికరణ



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ టీడీపీ కార్యాలయం గంట నరహరి భవన్ లో పలువురు హిందువులు గంట నరహరి ని కలిసి జనవరి నెలలో పెద్దల పండుగ నిర్వహించుకునేందుకు పట్టణంలోని హిందూ స్మశాన వాటికలు సుందరీకరణ చేయాలని కోరగా స్పందించిన గంట నరహరి రాజంపేట పరిధిలో ఉన్న స్మశానాలను తన సొంత నిధులతో సుందరీకరిస్తానన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల పండుగలలో ప్రధానమైన పండుగ పెద్దల పండుగని సంవత్సరానికి ఒకసారి పెద్దలను తలచుకుంటూ పెద్దల సమాధులకు పూజలు చేసుకునేందుకు అనువుగా రాజంపేట పరిధిలోని స్మశానాలను సుందరీకరిస్తే హిందువులు సంతోషంగా పెద్దలకు పండగ నిర్వహించుకుంటారన్నారు కావున రేపటి నుంచి రాజంపేట పరిధిలోని స్మశానాలను సుందరీకరించే పనులు ప్రారంభిస్తామన్నారు

## పైపులైన్ కృంగిపోయి ప్రయాణికులకు ఇబ్బంది.



**చిన్నమండెం, మేజర్ న్యూస్:** చిన్నమండెం బస్ స్టాండ్ వద్ద పైప్ లైన్ బూమి లోపలికిపోయి పెద్దగుంతపడడం వలన ప్రయాణికులకు మరియు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చిన్నమండెం డి. రమేష్ బాబు గారు వెంటనే స్పందించి ఆయన ఆదేశాల మేరకు చిన్నమండెం పోలీస్ సిబ్బంది చంద్ర మోహన్ నాయక్, శేషయ్యలు ట్రాక్టర్తో మట్టి తెప్పించి గుంతలో మట్టి వేయించి అక్కడ ప్రమాధం జరగకుండా బారిగేట్స్ ఏర్పాటు చేయడమైనది. గ్రామ పంచాయతీ వారికి తెలియజేయడమైనది.

## పెంతుకోస్తూ చర్చి ఫాదర్ సుగవాసి క్రిస్మస్ శుభాకాంక్షలు



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:**క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సోమవారం రాయచోటి పట్టణం కొత్తపేట చర్చివీది పెంతుకోస్తూ చర్చి ఫాదర్ విజయ్ కు గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసి క్రిస్మస్ ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ప్రసాద్ బాబు ఫాదర్ విజయ్ కి శాలువ కప్పి సన్మానం చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి రాయచోటి నియోజకవర్గ క్రిస్టియన్ సోదర ,సోదరీమణులు అందరికీ సుగవాసి ప్రసాద్ బాబు శుభాకాంక్షలు తెలిపారు.. ఈకార్యక్రమంలో ,రాజు,విశ్వ,భార్గవ్, లోకేష్, శివ,శరత్,బడిశెట్టి రవి,మందపాటి కిషోర్,మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సన్మార్గం వైపు నడవాలి : సాయినాథ్ శర్మ



**కమలాపురం మేజర్ న్యూస్:**తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిచేందుకు ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని రాష్ట్ర టిడిపి మాజీ కార్యదర్శి కాశీభట్ల సాయినాథ్ శర్మ ఆకాంక్షించారు. సోమవారం కమలాపురం నియోజకవర్గంలోని, వీరపునాయుని పల్లె మండలం అడవి చెర్లోపల్లె గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సాయినాథ్ శర్మ కు, సర్పంచ్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు, అనంతరం మహిళలకు చీరలను పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు కృప ప్రజలందరిపై ఉండాలని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు, మానవుల కోసం ఆయన సిలువలో ప్రాణాలు అర్పించి మార్గ నిర్దేశం చేసారన్నారు, ఈ కార్యక్రమంలో పండు శర్మ, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలో సోమవారం క్రిస్మస్ పండగ సందర్భంగా క్రిస్టియన్ సోదరులు పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని 16 పంచాయతీలలో గల చర్చలను విద్యుత్ కాంతులతో అలంకరించారు. విశ్వవాని చర్చిలో పాస్టర్ నాగేంద్రుడు, నాగరాజులు, మదనపల్లి రోడ్డులో గల చర్చి ఫాస్టర్ శ్రీనివాసులు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గల చర్చి, బురకాయలకోట వద్ద గల సెంట్రల్ స్కూల్ చర్చి, పాత మొలకలచెరువు చర్చి ఫాస్టర్ రామచంద్ర, తదితర చర్చిలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్ కట్ చేశారు. బైబిల్ లోని సందేశాలను, మంచి వాక్యాలను చదివి వినిపించారు. అనంతరం ప్రార్థనలు నిర్వహించారు. అన్ని చర్చలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములకలచెరువు ఎస్ఐ గాయత్రి, గ్రామ సర్పంచ్ రహమద్బీ, ఎంపీటీసీ ఆయుష చాంద్ బాషా, మాజీ సర్పంచ్ రవీంద్రారెడ్డిలు పాల్గొన్నారు. క్రిస్టియన్ సోదరులు ఉదయం నుండి సాయంకాలం వరకు చర్చలలో ప్రార్థనలు నిర్వహించి ఆనందంగా గడిపారు.



## ఘనంగా వాజ్ పాయ్ జయంతి

**చెన్నూరు మేజర్ న్యూస్:** మాజీ దేశ ప్రధానమంత్రి వాజ్ పాయ్ 99 జయంతిని పురస్కరించుకుని సోమవారం బీజేపీ మండల అధ్యక్షులు గాడి భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా వాజ్ పాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాడి భాస్కర్ మాట్లాడుతూ వాజ్ పాయి ప్రధానిగా ఉన్న సమయంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అటాక్ నుండి కటక్ వరకు స్వర్ణచతుర్భుజి ఆకారంలో అతిపెద్ద జాతీయ రహదారులు నిర్మించారన్నారు. అలాగే మారుమూల గ్రామీణ ప్రాంతలకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రహదారులు నిర్మించడం జరిగిందని అంతే కాకుండా పోక్రాన్ లో అను పరీక్షలు విజయవంతంగా నిర్వహించి ప్రపంచ దేశాలకు భారతదేశ శక్తి సామర్థ్యాలను తెలియజేసారనన్నారు.బీజేపీ పార్టీ మూల సిద్ధాంతమైన అంత్యోదయ స్ఫూర్తితో సమాజంలోని చిట్ట చివరి పౌరునికి అభివృద్ధి ఫలాలు అందాలని,అవినీతిరహిత పాలన అందించారన్నారు.వాజ్ పాయి స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి చెందిన అగ్రదేశాల సరసన నిలుపుతూ,భారతదేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్న కృషీవలుడు అలుపెరుగని శ్రామికుడు మోడీ అన్నారు. ప్రధానిగా భాద్యతలు స్వీకరించిన తరువాత దేశంలో దశాబ్దాల కాలంగా ఉన్న ఎన్నో సమస్యలను సామరస్యంగా పరిష్కరించటం జరిగిందని భారత ప్రభుత్వం వాజ్ పాయ్ జయంతిని సూపరిపాలన దినోత్సవం గా జరుపుకుంటున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్ రెడ్డి,ప్రతాప్,శివా రెడ్డి,గంగాధర్,రామసుబ్బయ్య,ముకుంద స్వామి,రెడ్డి ప్రసాద్ మునిసుబ్బారెడ్డి ,రవి కుమార్,శ్రీనివాసులు,వెంకటసుబ్బయ్య,బీజేవై ఎం కాశీ, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తంబళ్ళపల్లెలో టిడిపి జెండా ఎగరవేస్తాం...

**- టిడిపి యువ నాయకుడు దాసిరిపల్లి జయచంద్రారెడ్డి..**



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గంలో టిడిపి గెలిపే ధ్యేయంగా పనిచేస్తామని ప్రముఖ పారిశ్రామికవేత్త, టీడీపీ యువ నాయకుడు దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి సోమవారం పెద్దతిప్పసముద్రం మండలం బూచిపల్లిలో వెలసియున్న చెన్నకేశవ స్వామిదేవాలయంలో జయచంద్ర రెడ్డి ,ఆయన సతీమణి కల్పన రెడ్డి, తన అనుచరులు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలసి పూజలు ప్రారంభించి, స్వామివారి ఆశీస్సులతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆయనకు బూచిపల్లి గ్రామస్తులు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏపార్టీ నాయకుడైన ఎన్నికల ప్రచారం మొదలుపెట్టడానికి ఆనవాయితీగా బూచిపల్లి గ్రామం వస్తున్నదని అందుచేత తాను కూడా ఇక్కడి నుంచే ప్రచారం మొదలు పెట్టానన్నారు. అలాగే తంబళ్లపల్లి నియోజకవర్గంలో టిడిపి గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలను,నాయకులను సమన్వయం చేసుకొని తెలుగుదేశం జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రపంచ పటంలో ఆంధ్ర రాష్ట్రాన్ని చూపించినటువంటి ఏకైక విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. దేశ విదేశాల్లో తనకున్న యువ పారిశ్రామికవేత్తల పరిచయాలతో నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అందరూ కలసికట్టుగా తంబళ్ళపల్లిలో తెలుగుదేశం జెండాను ఎగురవేయడానికి కృషి చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మార్కేరి ఆంజనేయ రెడ్డి, మాజీ సర్పంచులు మస్తాన్ రెడ్డి, కేశవ, కిట్టన్న, రాజన్న, రమేష్, పట్టా చంద్రమోహన్ రెడ్డి ,బీరింగ్ సుబ్బన్న, డాబా రామ్మోహన్, శంకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శంకర, భాస్కర మల్ రెడ్డి మంజునాథ్, రాజశేఖర్ రెడ్డి, ఆలయ అర్చకులు పద్మనాభస్వామి, బూర్లపల్లి మాధవరెడ్డి, ఎం ఎన్ బయ్యరెడ్డి, చీటికి శివారెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కడప మేజర్ న్యూస్ :**కడప నగరం చిన్న చౌక్ లో బైబిల్ మిషన్ చర్చిలో క్రిస్మస్ పర్వదినాన్ని జిల్లా వ్యాప్తంగా క్రైస్తవ లోకం అత్యంత ఘనంగా సోమవారం నిర్వహించారని రేవరండం పాస్టర్ శ్యామ్ సన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ రోజున ఏసుక్రీస్తు పుట్టినరోజున చర్చిలలో ప్రార్థనా మందిరాలలో ఆయా సంస్థల బిషప్‌లు, పాస్టర్లు, సంఘ కాపరులు, గురువులు క్రీస్తు పుట్టుక గురించి, ఆయన త్యాగాల ద్వారా చేసిన మార్గదర్శనం గురించి తెలిపారు. ఆయన తన జీవితం ద్వారా లోకానికి అందించిన సందేశాన్ని వివరించారు. క్రీస్తు ఆర్తులు, దీనుల కోసం తన జీవితాన్ని అర్పించారని తెలియజేశారు. ఏసుక్రీస్తు కాపుల కోసం పుట్టాడని పలు చర్చిలు, ప్రార్థనా మందిరాల్లో అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాపుల కోసం క్రీస్తు బలిదానాన్ని వివరిస్తూ ఆయన శరీరాన్ని పాపుల రక్షణ కోసం అర్పించినందుకు గుర్తుగా రొట్టె రక్తార్పణగా ద్రాక్ష రసాలను భక్తులకు అందజేశారు. లోకాన్ని సుఖశాంతులతో ఉంచేందుకే దైవ కుమారుడు మానవుడిగా ఈ లోకంలో అవతరించారని వివరించారు. కడప నగరంలోని సీఎస్ఐ, క్రైస్ట్, ఆరోగ్యమాత, కాంగ్రిగేషనల్ చర్చిలతోపాటు నగరంలోని అన్ని చర్చిలు, మందిరాలలో కూడా ఉదయం నుంచి 10 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిలకు పెద్ద సంఖ్యలో జనం రావడంతో నిర్వాహకులు ఆరుబయట పెద్ద ఎత్తున పందిళ్లు వేసి వారు దైవ సందేశం వినేందుకు సౌకర్యం కల్పించారు. ప్రార్థనలనంతరం విశ్వాసులు ఒకరినొకరు సంతోషంగా శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పలు క్రైస్తవ స్వచ్ఛంద సంస్థలు పేదలకు అన్నదానం చేశాయి. అనాథ శరణాలయాలు, వికలాంగ బాలల సంస్థల్లో పండ్లు, బ్రెడ్లు, దుస్తులు అందజేశారు.



### సూర్య పాఠకులకు విజ్ఞప్తి

**సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.**

**9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.**

**అభిప్రాయాలు పంపదలిస్తే...**

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

**వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు**

**8074010854,9885404140**

**ఈ నెంబర్లకు సంప్రదించండి**


# విలేఖరులు కావలెను

**17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.**

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## కాపు సామాజిక వర్గానికి సముచిత స్థానం

**-ఆ ఘనత సిఎం జగన్‌దే**

**- రాయల్ కాపునాడు ఉపాధ్యక్షుడు కావలి క్రిష్ణతేజ**



**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని కాపు సామాజిక వర్గానికి అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనని రాయల్ కాపునాడు సంఘం ఉపాధ్యక్షుడు కావలి క్రిష్ణతేజ పేర్కొన్నారు. సోమవారం గండిలోని హరిత హెూటల్ వద్ద కాపు నేతలతో కలిసి ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం కడపలో కొందరు కాపు నేతలు వైకాపాకు మేము మద్దతు ఇవ్వమని, అన్యాయం జరుగుతుందన్నట్లు వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. దీనికి రాయల్ కాపునాడు సంఘం, బలిజ కమ్యూనిటీ నుంచి పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. వైకాపా ప్రభుత్వం కాపు సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత సి రామచంద్రయ్యను ఎమ్మెల్సీ, సింగాసాని గురు మోహన్ ను ఉడా ఛైర్మన్ పదవులు కల్పించిందన్నారు. అలాగే మైదుకూరు మున్సిపల్ ఛైర్మన్ మాచనూరు చంద్రతో పాటు ఇతర ఆయా శాఖల్లో డైరెక్టర్ పదవులిచ్చి, ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. అలాగే అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రం శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం ఛైర్మన్ పదవిని బలిజ సామాజిక వర్గానికి ఇవ్వడం జరిగిందన్నారు. టిడిపి ఉచ్చులో పడి కులాలకు, మతాలకు మధ్య చిచ్చుపెట్టి బలిజ కాపులను అవమాన పరచడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా ఇలాంటి దుష్ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. దుష్ప్రచారం చేయడం మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయల్ కాపునాడు సంఘం అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, వేంపల్లె బలిజ సంఘం అధ్యక్షుడు కటిక చంద్రశేఖర్, సీనియర్ నేతలు కావలి హరినాథ్, వెంకటేశ్వర్లు, రాయల్ కాపునాడు మహిళా అధ్యక్షురాలు సంగా హేమలత, రామ్మోహన్, సోమశేఖర్, పోతిరెడ్డి సావిత్రి, చక్రాయపేట సంఘ మండల అధ్యక్షుడు మూర్తి శ్రీనివాసులు, శ్రావణ్ కుమార్, శ్రీరామ్ సురేష్, నరేష్, మూర్తి రత్తమయ్య, సంగా పవన్, కిరణ్, యడాల రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మరువలేని ప్రజానేత బిజీ వేముల వీరారెడ్డి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం మాజీ మంత్రి బిజివేముల వీరారెడ్డి 23వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎస్‌బీవిఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో విరారెడ్డి ఘాట్ వద్ద సోమవారం పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అవినీతి మచ్చ అంటనీ నేత బిజివేముల వీరారెడ్డి అని ఆయన బద్వేలు నియోజకవర్గాన్నే కాకుండా జిల్లాలో శాసించిన వ్యక్తి అన్నారు. నియోజకవర్గంలో దాదాపు 80% మంది ప్రజలను పేరుతో పిలిచే జ్ఞాపకశక్తితో పాటు వివేక వంతమైన రాజకీయాన్ని నడిపి నారని తన ప్రత్యర్థులను కూడా పల్లెత్తు మాట అనేవారు కాదన్నారు. అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు తో చర్చించి బద్వేలు, మైదుకూరు నియోజకవర్గం 17 టీఎంసీల నీటితో బ్రహ్మం సాగర్ ప్రాజెక్టును నిర్మించేందుకు కృషి చేశారన్నారు . ఈ ప్రాజెక్టుతో నియోజకవర్గంలో 1,50,000 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ అయిందన్నారు . అంతే కాకుండా బద్వేలు పట్టణానికి తాగునీరు కూడా ఇదే ప్రాజెక్టు ద్వారా అందిస్తున్నారు అన్నారు. బ్రహ్మ సాగర్ ప్రాజెక్టు వీరారెడ్డి కల అని ఆయన మరణాంతరం ఈ ప్రాజెక్టు పూర్తి అయిందన్నారు.. సంస్కారవంతమైన వివేకవంతమైన రాజకీయాలు నడిపిన వ్యక్తి వీరారెడ్డి అని అందుకే వీరారెడ్డి భౌతికంగా లేకపోయినా 23 సంవత్సరాలు కూడా ఆయన పట్ల ప్రజలకు ఎనలేని అభిమానం కలిగి ఉండడం ఆయన కుటుంబం చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్ ఆ,యన శ్రీమతి లీలాకైవల్య టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి, అభ్యర్థి బొజ్జరోసన్న నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.



## ఒక మాస్ లీడర్ నారా లోకేష్ బాబు

**-యువగళం పాదయాత్ర వాలంటీర్స్‌కు ఘన సన్మానం**

**-టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు**



**రాయచోటి, మేజర్ న్యూస్:** చారిత్రకమైన యువగళం పాదయాత్ర చేపట్టి ప్రజల నుంచి 4,353 లిఖితపూర్వక అర్జీలు, 70 వరకు బహిరంగ సభలు,155 ముఖాముఖి సమావేశాలు, 18 ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ వారసుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పేరు ఆంధ్రప్రదేశ్ చరిత్రపుటల్లు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందని మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గం నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. యువగళం పాదయాత్ర లో వెన్నంటి ఉండి పాదయాత్రను దిగ్విజయంగా పూర్తిచేసిన రాయచోటి నియోజకవర్గ వాలంటీర్స్ ను సోమవారం స్థానిక ప్రీతమ్ రెసిడెన్సి పక్కన ఉన్న తమ పార్టీ కార్యాలయంలోకి ఘన స్వాగతం పలికి వారికి గౌరవంగా శాలువ కప్పి సన్మానించినారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ గతంలో రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, జగన్ రెడ్డి చేసిన పాదయాత్రలు వేరు. ప్రస్తుతం ముగిసిన యువగళం పాదయాత్ర వేరు. ఆనాటి ముఖ్యమంత్రి అప్పుడు ఒకరికొకరు సహకరించు కోనేవారు. జగన్ పాలనలో ఆ సహకారంలేదు , అడుగడుగునా ఎన్నో ఆటంకాలు, ఎన్నో ఇబ్బందులు పడుతూ, ఎవరికి భయపడకుండా డేరింగ్ అండ్ డాషింగ్ లాగా, తనదైన శైలిలో నారా లోకేష్1.5 కోట్ల మందితో కనెక్ట్ అయ్యి యువగళం పాదయాత్ర పూర్తిచేసిన ఒక మాస్ లీడర్ నారా లోకేష్ అని సుగవాసి ప్రసాద్ బాబు కితాబు ఇచ్చారు.

## సీఎం వైఎస్ జగన్ కి ఆహ్వాన పత్రికను అందించిన ఎద్దుల అర్జున్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** ఈనెల 27 తేదీ తన పులివెందుల లో జరిగే వివాహానికి హాజరుకావాలని సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి వివాహ పత్రిక ను వైకాపా నాయకుడు అర్జున్ రెడ్డి అందించారు. పులివెందుల కు చెందిన యువ నాయకుడు ఎద్దుల అర్జున్ రెడ్డి. మూడు రోజుల పర్యటన కోసం పులివెందులకు వచ్చిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి పెళ్లి పత్రికను అందజేసి ఆహ్వాన పలికారు. వివాహ ఆహ్వానం పత్రికను అందుకున్న సీఎం వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించారు.అర్జున్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

## నేటి నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు



**కలసపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని 11 గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మహబూబ్ బీ సోమవారం తెలిపారు. మండలంలో 11 గ్రామ సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న క్రీడాకారులు పోటీలలో పాల్గొనాలన్నారు.కలసపాడు గ్రామ సచివాలయం పరిధిలో క్రీడా పోటీలు ప్రారంభం అవుతాయని ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు దరఖాస్తు చేసుకున్న క్రీడాకారులందరూ మరియు ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది వాలంటీర్లు తప్పనిసరిగా హాజరవ్వాలని ఎంపిడిఓ మహబూబ్ బీ తెలిపారు

## రైల్వే కన్సల్టెన్సీ నియామకం

**జమ్మలమడుగు, మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు రైల్వే స్టేషన్ పరిధిలోని ఎస్.ఉప్పలపాడు రైల్వే స్టేషన్ రైల్వే కన్సల్టెన్సీ మెంబర్లుగా ఉసుగాండ్ల పాములేటి,పరదేశి సుమన్,నరాల వెంకటసుబ్బారెడ్డి, కల్లుట్ల రామచంద్రారెడ్డి, దొమ్మరనంద్యాల పురుషోత్తం లను కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గుతకల్లు జంక్షన్ రైల్వే అధికారులు నియామకం చేశారు..ఈ మేరకు అధికారిక పత్రాన్ని జమ్మలమడుగు తాలూకా బిజెపి కన్వీనర్ చౌడం జొల్లు కొండయ్య,మైలవరం మండల బిజెపి అధ్యక్షులు నగల్ల పాటి శ్రీనివాసులు,జమ్మలమడుగు మండల బిజెపి అధ్యక్షుడు సిలివెరి వెంకటేశ్వర్లు,షేక్ రుసుం భాష రైల్వే స్టేషన్ మాస్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి నీ కలసి అందించారు.




## సీఎం జగన్ పర్యటనలో పోలీసుల అత్యుత్సాహం

**-న్యూస్ కవరేజ్ కోసం వెళ్తున్న పాత్రికేయుల పై దురుసుగా ప్రవర్తించిన పోలీసులు**

**-మైదుకూరు లోని బద్వేల్ రోడ్డు జాతీయ రహదారి రెండు కిలోమీటర్ల వరకు దిగ్బంధం**

**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరులోని జిల్లా వక్స్ బోర్డ్ చైర్మన్ మదీనా దస్తగిరి కుటుంబ వివాహ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.ఇందుకుగాను ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యేలు, మంత్రులు మైదుకూరు కి వస్తున్న విషయం తెలియగానే మైదుకూరు పట్టణంలో సీఎం వివాహ వేడుకకు హాజరైన సందర్భంగామైదుకూరు లోని బద్వేల్ రోడ్డు జాతీయ రహదారి రెండు కిలోమీటర్ల వరకు దిగ్బంధం అయ్యింది వివాహానికి హాజరు కావడానికి వచ్చిన అతిథులను రోడ్లపై అడ్డుకొని నిలబెట్టిన పోలీసులు, పెళ్లికి పిలిచి అవమానిస్తారా అంటూ అతిథుల ఆగ్రహం పెళ్లికి వచ్చిన బంధువులంతా గిఫ్ట్ లు పట్టుకుని రోడ్లపైనే



ఐడెంటి కార్డు చూపించిన కూడా దురుసుగా ప్రవర్తిస్తున్న పోలీసులు మీసాలు తిప్పుతూ బూతులు మాట్లాడుతూ రౌడీలా ప్రవర్తించిన కొంతమంది పోలీసులను చూసి ప్రయాణికులు అటు పెళ్లికి వచ్చిన బంధువులు భయభ్రాంతులకు గురి అయ్యారు. జర్నలిస్టుల పైన ఈ విధంగా మాట్లాడుతుంటే సామాన్య ప్రజలపై ఇటువంటి పోలీసులు ఏ విధంగా కల్పిస్తారో అర్థమవుతుందని పెళ్లికొచ్చినవారు. నిరాశతో ముక్కు మీద వేలు వేసుకుని చూడవలసిన పరిస్థితి వచ్చింది.

## వాడవాడలా ఘనంగా క్రీస్తు జయంతి వేడుకలు...





కలసపాడు మేజర్ న్యూస్ : మండలంలోని క్రిస్మస్ పర్వదిన సందర్భంగా కలసపాడు మండలంలోని పేతురు పరి పౌలు దేవాలయం చెన్నారెడ్డి పల్లె. ఆర్.సి.యం చర్చ్ కలసపాడు లోని ఆర్సిఎం చర్చి లలో తెల్లపాడు బేతేలు ప్రార్థన మందిరం. మండలంలోని గ్రామాలలో ప్రజలు క్రైస్తవులు విశ్వాసులు పలు దేవాలయాలు ప్రార్థన మందిరాలలో తెల్లవారుజాము నుండి క్రీస్తు జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కలసపాడు పెద్ద చర్చిలో ఆర్సియం చర్చి నందు ప్రార్థన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రీస్తు జయంతిని ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగింది. మండల స్థాయి వరకు ప్రతి చోట భక్తులు పాల్గొని ప్రార్థనలో నిర్వహించారు.

## జవహర్ నవోదయ విద్యాలయంలో మెడికల్ క్యాంపు

**- విద్యార్థులకు వైద్యపరీక్షలు**

మదనపల్లె,మేజర్ న్యూస్ : మండలంలోని వలసపల్లి వద్ద గల జవహర్ నవోదయ విద్యాలయం నందు పీఎం శ్రీ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహించారు.హార్సిలీ హిల్స్ లయన్స్ క్లబ్,స్వాస్థ్య ఆసుపత్రి మరియు నవోదయ పూర్వ వైద్య విద్యార్థుల సహకారంతో పాఠశాలలోని అందరి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపాల్ బి.గోవింద రావు తెలిపారు.దంత పరీక్షలు,సాధారణ పరీక్షలతో పాటు మానిసిక వైద్యులచే కాన్సిలింగ్ కుండా ఇప్పించడం జరిగింది.ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంతో ఓపికగా వైద్య పరీక్షలు నిర్వహించిన బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసరు డాక్టర్ జె.కిరణ్ కుమార్,మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రాధిక,దంత వైద్య నిపుణులు డా.నసీమా,జనరల్ సర్జన్ డాక్టర్ నిహారిక,డాక్టర్ కృష్ణలతకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వేళాయుధన్,లయిన్స్ క్లబ్ రాజశేఖర్ రెడ్డి,పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షురాలు జె.మోహన్ వల్లి,ఉపాధ్యాయులు శైలజ,సుమతి తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

**సిద్దవటం మేజర్ న్యూస్:** సిద్దవటం మండలంలోని 10 గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఎంపిడిఓ పులిరామ్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దవటం మండలంలో 10 గ్రామ సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న క్రీడాకారులు పోటీలలో పాల్గొనాలన్నారు. సిద్దవటం గ్రామ సచివాలయం పరిధిలో ఎస్. రాజంపేట వద్దనున్న ఈద్గా మైదానంలో క్రీడా పోటీలు ప్రారంభం అవుతాయని పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి తెలిపారు. క్రీడాకారులు హాజరవ్వాలని వారు పేర్కొన్నారు.

## ఏసుక్రీస్తు చూపిన మార్గం మానవాళికి ఆచరణీయం

**– వైకాపా జిల్లా క్రైస్తవ విభాగం అధ్యక్షులు బోనాసి జాన్ బాబు**

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏసుక్రీస్తు చూపిన మార్గం మానవాళికి ఆచరణీయమని వైకాపా అన్నమయ్య జిల్లా క్రైస్తవ విభాగం అధ్యక్షులు బోనాసి జాన్ బాబు పేర్కొన్నారు.మదనపల్లి పీటర్ రాక్ చర్చి నందు సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రైస్తవులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చర్చి పాస్టర్ జాన్ బాబు మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినాన్ని ఏసుప్రభు మార్గంలో దయ,కరుణ,ప్రేమతో ముందుకు నడవాలని బోధించారు.శత్రువుల పట్ల ఓర్పుతో సహనంతో ఉండాలని కోరుకున్నారు. ఇందులో భాగంగా పేదమహిళలకు చీరలు పంపిణీ చేశారు.అదేవిధంగా అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ పార్టీ అనుబంధ విభాగాల చైర్మన్ బోనాసి జాన్ బాబుకి పలువురు చర్చి పాస్టర్లు వైయస్సార్ పార్టీ అనుబంధ విభాగాల కార్యవర్గ సభ్యులు మరియు రాజకీయ నాయకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.క్రిస్మస్ వేడుకలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.జీసస్ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.



## శంకర్ నేత్రాలయ,మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ సేవలు అమోఘం

**- మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా కితాబు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఉచిత నేత్ర చికిత్స శిబిరం శంకర్ నేత్రాలయ హాస్పిటల్ మరియు మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ చెన్నై వారి ఆహ్వానం మేరకు నిర్వహిస్తున్న ఉచిత కంటి చికిత్స శిబిరంలో మాజీ శాసనసభ్యులు,తెలుగుదేశం నాయకులు షాజహాన్ బాషా పాల్గొన్నారు.అక్కడికి చికిత్సకు వచ్చిన వారందరిని మాట్లాడుతూ వారికి ఏ విధంగా శంకర్ నేత్రాలయ వాళ్లు సహకారాలు అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే సూక్తితో శంకర్ నేత్రాలయ ఆసుపత్రి వారు అందిస్తున్న వైద్య సేవలు అమోఘమని కితాబునిచ్చారు.ఈ కంటి చికిత్స వల్ల ఎంతోమంది పేదలు,బడుగు,బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు.ప్రతి నెల ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి,అంధత్వ నివారణకు కృషి చేస్తుండడం శుభపరిణామమన్నారు.ఈ అవకాశాన్ని మదనపల్లి నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## వాజ్ పేయి జయంతి

**జమ్మలమడుగు,మేజర్ న్యూస్:** భరతమాత ముద్దుబిడ్డ, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా జమ్మలమడుగు బిజెపి పార్టీ కార్యాలయం లో మాజీమంత్రి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు సి. ఆదినారాయణ రెడ్డి, జెడ్ ఆర్ యు సిసి సభ్యులు చదిపిరాళ్ల శివ నారాయణ రెడ్డి, ఏపీ బీజేవైఎం ఉపాధ్యక్షులు డాక్టర్ సి. రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు వాజ్ పేయి చిత్రపటానికి పూల మాల వేసి బిజెపి శ్రేణులు అంజలి ఘటించారు.ఈ కార్యక్రమం లో జమ్మలమడుగు అసెంబ్లీ కన్వీనర్ కొండయ్య, మైలవరం మండల అధ్యక్షులు నగళ్ళపాటి శ్రీనివాసులు, రైల్వేబోర్డ్ సభ్యులు పామిలేటి, మహిళా ఉపాధక్షురాలు మల్లిశ్వరి, పాలూరుమల్లిక, శేషారెడ్డి పల్లె సర్పంచ్ గురుశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ ఎస్.కే.బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు ఎస్.కే.బాషాను కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు సాహిల్ దాదాగాంధీ చేతుల మీదుగా నియమకపత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఎస్.కే.బాషా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవిని అప్పగించిన కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలు చెబుతున్నట్లు తెలిపారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ విజయానికి చొరవ చూపుతానని స్పష్టం చేశారు.ప్రజా సంక్షేమం,దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా నాయకులు,కార్యకర్తలు పనిచేయాలంటూ ఆయన పిలుపునిచ్చారు.ఇందులోభాగంగా ఎస్.కే.బాషాకు ఈ పదవి రావడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.కాగా జిల్లా అధ్యక్షులు అల్లాబక్షు,మదనపల్లె పట్టణాధ్యక్షుడు రెడ్డిసాహెబ్,మండల పార్టీ అధ్యక్షుడు సురేంద్రరెడ్డిలు ఎస్.కే.బాషాను సత్కరించి,అభినందించారు.

## ఘనంగా జనసేన నాయకుడు సాయినాథ్ జన్మదిన వేడుకలు...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో సోమవారం జనసేన తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పోతుల సాయినాథ్ జన్మదిన సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రమణప్ప,నియోజకవర్గ యువత నాయకులు చెన్న కృష్ణ,తెలుగుదేశం పార్టీ మండల కమిటీ నాయకులు కార్యకర్తలు తంబళ్లపల్లి జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు సుంకా లక్ష్మణ సీనియర్ నాయకుడు పవన్ రెడ్డి తనకల్లు ఎంపీటీసీ అమర్ కార్తికేయ, మదనపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు జెసిపి శ్రీనివాసులు, షోరూం సూరి, మండల కమిటీ నాయకులు అంజి, కోటప్ప, మహేష్ , రాజశేఖర్, పవర్ ఆఫ్ ద టీం అధ్యక్షులు గుమ్మిశెట్టి గోపాలకృష్ణ, టీం ఉపాధ్యక్షులు రామిశెట్టి నాగరాజు, ప్రచార కార్యదర్శి వినయ్ కుమార్ రెడ్డి , తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల శ్రేయస్సు కోసమే శ్రీమహా సుదర్శన యాగం

**- సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా యాగం**

**- ఆలయ కమిటీ చైర్మన్ కొరివి జగన్నాథ్ రెడ్డి వెల్లడి**



కురబలకోట,మేజర్ న్యూస్ : కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా తెట్టు శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయం విరాజిల్లుతోందని తెట్టు ఆలయ కమిటీ ఛైర్మన్ జగన్నాథ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం తెట్టు సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కొరివి జగన్నాథ్ రెడ్డి ఆద్వర్యంలో సుదర్శన మహా యాగం నిర్వహించారు.శతాబ్దాల చరిత్ర కలిగిన సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయ సర్వతోముఖ అభివృద్ధి కోసం సుదర్శన యాగం నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకులు పేర్కొన్నారు.యాగంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి యాగం ఫలం లభిస్తుందని వివరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ కొరివి జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ సంతానం లేని దంపతులు ఆలయానికి వచ్చి సంతానం కావాలని ముడుపులు చెల్లించడం ద్వారా సంతాన భాగ్యం పొదుంతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం.వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ జగన్నాథ రెడ్డి మాట్లాడుతూ శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయం సుమారు 800 సంవత్సరాలకు పూర్వం నిర్మితమైనట్లు వెల్లడించారు. వేణుగోపాల స్వామిని నమ్మిన భక్తులకు అన్నింటా శుభమే జరుగుతుందనే నమ్మకం ఇక్కడి ప్రజలలో నెలకొందన్నారు.తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సహాయ సహకారాలతో సర్పంచ్ మనోహర్ రెడ్డి నేతృత్వంలో ఆలయ కమిటీ ఛైర్మన్ జగన్నాథ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయాభివృద్దికి విశేషంగా కృషి చేస్తున్నారు.ఆలయం చూట్టూ రోడ్డు నిర్మాణం,వివిధ రకాల పూలతో ఉద్యానవనం నిర్మించడం జరిగింది.దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రహరి గోడ తొలగించి కొత్తగా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.ఉద్యాన వనంలో సేదా తీరడానికి అహ్లాదకరమైన వాతావరణం కల్పించడం జరిగిందని,వేణుగోపాలస్వామి ఆశీస్సులతో ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.సుదర్శన యగంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ద్వారా తీర్థప్రసాదాల వితరణ చేశారు.

# బలిజ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-బలిజల అభివృద్ధికి సహకరించండి**

**ముఖ్యమంత్రికి వినతి పత్రం అందించిన బలిజ సంఘం నాయకులు**



**పులివెందుల మేజర్ న్యూస్:** రాయలసీమ జిల్లాలలో అధిక శాతం ఉన్నటువంటి బలిజల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని పులివెందుల బలిజ సంఘం నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వివిధ అంశాలతో కూడిన వినతి పత్రాన్ని బలిజ సంఘం నాయకులు అందించారు. జిల్లాలో మూడు రోజుల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భాగంగా మూడవరోజు సోమవారం క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని ప్రార్థనలు అనంతరం తిరుగు ప్రయాణంలో స్థానిక హెలిపాడ్ వద్ద పులివెందుల బలిజ సంఘం నాయకుడు గూడూరు ప్రసాదు కడియాల లక్ష్మీనారాయణ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసి గ్రేటర్ రాయలసీమ పరిధిలో రెండు కోట్ల జనాభాలో 40 లక్షల మంది జనాభా కలిగినటువంటి బలిజలు వైసిపి పార్టీ వెన్నంటే ఉంటూ గత ఎన్నికలలో పార్టీ విజయానికి ప్రముఖ పాత్ర వహించడం జరిగిందని, కావున వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని గ్రేటర్ రాయలసీమ పరిధిలో బలిజల కోసం ప్రత్యేక డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని దశాబ్దాలపాటు బలిజ మరియు బలిజ ఉపకులాలకు రెవెన్యూ శాఖ చే కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయించాలని బలిజల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టగలరని ఆశాభావం వ్యక్తం చేస్తూ రానున్న ఎన్నికలలో తమ పార్టీ ఘన విజయం సాధించాలని వారు ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి కి వినతి పత్రాన్ని అందించారు .వీటన్నిటిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సాధ్య సాధ్యాలను పరిశీలించి బలిజల అభివృద్ధికి సహకరిస్తారని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బలిజ సంఘ నాయకులు వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి

బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట నగర పంచాయతీలో సోమవారం మాజీ పీఎం, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం భారతీయ జనతా పార్టీ నాయకులు బి. కొత్తకోట జ్యోతి బస్టాండ్ లో వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బి.కొత్తకోట బిజెపి మండల కన్వీనర్ దేరంగుల రామదాసు మాట్లాడుతూ భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయి జయంతి మన భారత దేశ ప్రజలందరికీ పండుగ దినం అంటూ ఆయన చేసిన భారతదేశ అభివృద్ధి సుపరిపాలన గురించి వివరించారు. ఆయన స్ఫూర్తి మనకు లాభదాయకమని ఆయన అడుగుజాడలలో మనము నడవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు ను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జి. రమేష్, బిజెపి సీనియర్ నాయకులు ముకుంద, మురళి, సుబ్బన్న, నాయుడు, చలపతి, సౌకత్ అలీ, హరీష్, శివలింగన్న, రమణ, రెడ్డప్ప, సోషల్ మీడియా కన్వీనర్ రంగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దేరంగులు భాను ప్రకాష్. యువమోర్చా నాయకులు చలపతి, గణేష్, బాలాజీ, మణి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## అసౌకర్యాల నడుమ ఆ పాఠశాల వంటశాల

**-విద్యార్థుల సౌకర్యాల కల్పనలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం**

**చిట్వేలి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం దాదాపు 50 సంవత్సరాల పైబడి చరిత్ర కలిగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేడు 1400 మంది పైగా విద్యార్థులతో జిల్లాలోని అతిపెద్ద పాఠశాలలకు గుర్తింపబడిన చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అసౌకర్యాలకు నిలయంగా ఉందని ప్రభుత్వం తక్షణమే స్పందించి సౌకర్యాలు ఏర్పాటులో చొరవ చూపాలని సమాజ సేవకులు కోరుచున్నారు విద్యార్థులకు మలవిసర్జన కోసం మరుగుదొడ్లు తక్కువ స్థాయిలో ఉండడం వారు బహిరంగ మలవిసర్జనకు వెళుతున్నారని అలాగే వంటశాలను పరిశీలించినట్లయితే ఇంత పెద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంత అద్వానంగా ఉండడం దీనిపైన అధికారులు సమాజసేవకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎవరో కూడా దృష్టి సారించకపోవడంతో అక్కడ వంట పని చేసే మనుషులు అవస్థలు నరకయాతనగా అనుభవిస్తున్నారన్నది విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు వర్షం వచ్చిందంటే చాలు వంట చేయడానికి చాలా ఇబ్బందిగా ఉంది ఒకప్పుడు విశాలమైన ఆట స్థలము తో ఎప్పుడు విద్యార్థులు క్రీడలలో మునిగితే వారు నేడు విద్యార్థులకు సరైన ఆట స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు అన్నది వాస్తవం ఏది ఏమైనాప్పటికీ చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సరైన వసతులు కల్పిస్తారని విద్యార్థులు ఎదురుచూస్తున్నారు

## జగన్‌కు వీడ్కోలు పలికిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:**వైయస్సార్ జిల్లాలో మూడు రోజుల పర్యటన ముగించుకొని తాడేపల్లికి బయలుదేరిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి సోమవారం కడప ఎయిర్ పోర్ట్ లో కలిసిన ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ ఆత్మీయ వీడ్కోలు పలికారు.

## డి సి గోవింద్ రెడ్డి ఆశీర్వాదాలతో మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోనిఎగువ రామాపురం కి చెందిన తెల్లగొర్ల సురేష్ యాదవ్ కి బీసీ సెల్ మండల అధ్యక్షులు గా నియమించిన సందర్భంగా సోమవారం ఎమ్మెల్సీ డీసీ గోవిందా రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లికల్లూరి రమణరెడ్డిలి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఇందులో భాగంగా కలసపాడు మండల నాయకులు జడ్పిటిసి అంకన్న గారి గురివిరెడ్డి, ఎంపీపీ నిర్మల నారాయణ యాదవ్ , జేసీస్ కన్వీనర్ చిత్త రాజా శేఖర్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు అన్నారెడ్డి విజయ భాస్కర్ రెడ్డి , మండల వైసీపీ నాయకుడు సర్పంచ్ సుధా రామకృష్ణ రెడ్డి , కొత్తకోట సహకార సంఘం ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి , బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జట్టిబోయిన ,సింగరయ్య , వైసీపీ నాయకులు షరీఫ్ , రాంబాబు , అంకిరెడ్డి, చపాటీ సాయి నారాయణ రెడ్డి,బాసిరెడ్డి మధు సుధన్ రెడ్డి రెడ్డి సంఘ%శీ% విద్యార్థి విభాగపు కార్యదర్శి, బాలయ్య మాజీ ఎంపీటీసీ,రామూర్తి టీచర్,వీర నారాయణ, నారాయణ,తెర్లగొర్ల బాలుడు, సురేంద్రలి మండల వైసిపి పాల్గొన్నారు,



# అంగన్వాడీ కార్మికుల డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించాలి...

**- టీడీపీ నాయకులు దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి.**

బి.కొత్తకోట, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణ పరిష్కరించాలని తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు.ఆయన సోమవారం బి.కొత్తకోట పట్టణంలో ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్ల సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు విధులు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా గందరగోళ పరిస్థితులను నెలకొన్నాయని వారితో వెట్టిచాకిరి చేయించుకోవడం మానుకుని వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల చేస్తున్న సమ్మెను అణిచివేసేందుకు కుట్ర పడటం సమంజసం కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటీ ఇవ్వాలని గత కొద్ది నెలల నుండి పెండింగ్లో పెట్టిన అంగన్వాడి ల టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల నియామకంలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాలని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల తాళాలు బద్దల కొట్టడం, సచివాలయ ఉద్యోగులతో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ నిరంకుశపాలకు నిదర్శనం అన్నారు. అంగన్వాడి



ఉద్యోగులకు తక్షణమే ప్రభుత్వం వేతనం రూ.26 వేలు పెంచాలని అలాగే వారి గ్రాటిట్యూ పెంచాలని డిమాండ్ చేశారు. రాబోయే తెలుగుదేశం పార్టీ, జనసేన ప్రభుత్వంలో అంగన్వాడి వర్కర్లకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వం అంగనవాడి వర్కర్ల డిమాండ్లను స్పందించకపోవడం వల్లే రోడ్డుపైకి వచ్చారని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడీ కార్యకర్తలుగా పనిచేస్తున్నారని కేవలం 11 వేల రూపాయలతో వాళ్ల కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆంజనేయ రెడ్డి, మస్తాన్ రెడ్డి, శంకర్ రెడ్డి, పట్టా చంద్రమోహన్ రెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు -సుగవాసి సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి, మేజర్ న్యూస్:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సోమవారం రాయచోటి పట్టణంలోని కొత్తపేట చర్చివీధి పెంతుకోస్తు చర్చి ఫాదర్ విజయ్ స్థానిక ప్రీతం పక్కన ఉన్న టీడీపీ కార్యాలయంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసి క్రిస్మస్ ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ప్రసాద్ బాబు చర్చి ఫాదర్ విజయ్ కు శాలువ కప్పి, సన్మానం చేసి, క్రిస్మస్ కేక్ కట్ చేసి, రాయచోటి నియోజకవర్గ క్రిస్టియన్ సోదర ,సోదరీ మణులందరికీ సుగవాసి ప్రసాద్ బాబు శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో రాజు,విశ్వ,భార్గవ్,లోకేష్, టీఎన్ఎస్ఎఫ్ శివ,శరత్,బడిశెట్టి రవి,మందపాటి కిషోర్,మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసిని పరామర్శించిన ఎంపీపీ

**వీరబల్లి మేజర్ న్యూస్:**మండలంలోని మట్లి ఎంపిటిసి రాపూరి శ్రీనివాసుల సోదరుడు రాపురి. శశి కిరణ్ అకాల మృత్యువాత పడ్డాడు.విషయం తెలుసుకొన్న ఎంపీపీ గాలివీటి. రాజేంద్ర నాథ రెడ్డి అక్కడికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే ఎంపీటీసీ రాపూర్ శ్రీనివాసులకు మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంగం నాయకుడు మోడం నాగభూషణం, సింగిల్ విండో ప్రెసిడెంట్ సాదు రామానుజల రెడ్డి, వైసీపీ నాయకులు రాజారెడ్డి, రెడ్డి శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

